RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 25 అక్టోబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:122

# మంటల్లో

## కాలిపోయిన ప్రైవేటు బస్సు













వార్తా 3 లో





# ఎల్లారెడ్డిగూడలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీ చామల









**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి శ్రీమతి వర్ష యాదవ్ తో సోమాజిగూడ లోని ఎల్లారెడ్డి గూడ, ఎన్టీఆర్ జంక్షన్, ఆర్బిఐ క్వార్టర్స్ లో ప్రచారం నిర్వహించి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్ , సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్ శ్రీకాంత్ యాదవ్, పొత్నక ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా యూసఫ్ గూడ ఇన్చార్జ్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి బేగంపేటలోని హరిత ప్లాజాలో సోమాజిగూడ డివిజన్ 38 బూతులో ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్ , సోమాజిగూడ కార్పొరేటర్

# రండి... కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం

### ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం
### ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులకు ఆహ్వానం
### ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ




అడ్వాన్స్డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్-ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాబలం

## 25 అక్టోబర్ 2025 శనివారం


# 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్







**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, అక్టోబర్ 24, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజవర్గ ఉప ఎన్నిక కు సంబంధించి 407 పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ తెలిపారు.

జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసిన దృష్ట్యా జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు, %చీూుూ% తో కలిపి మొత్తం 59 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.

EVM ల ద్వారా ఈ ఎన్నిక కోసం 4 బ్యాలెట్ యూనిట్లను వాడుతున్నట్లు తెలిపారు. ఫలితంగా ఓటింగ్ కంపార్ట్మెంట్ సాధారణ సైజు కంటే పెద్దగా ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రిసైడింగ్ అధికారికి తప్ప

ఓటర్లకు, ఏజెంట్లకు, ఇతర పోలింగ్ పర్సన్ లు , భద్రతా సిబ్బందికి అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు గుర్తింపు కార్డు కాదని, ఇది ఓటర్ల సౌలభ్యం, సమాచారం కోసం మాత్రమే ఉద్దేశించిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 12 ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తమ వెంట ఓటర్లు తీసుకురావడం తప్పనిసరి అన్నారు.

ఉప ఎన్నిక పోలింగ్ కోసం 600 ప్రిసైడింగ్ అధికారులు, 600 సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 1200 మంది ఓపిఓ లను పోలింగ్ పర్సన్ లుగా వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వర్గం పరిధిలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. పోలింగ్ సమయంలో మహిళల కోసం ప్రత్యేక క్యూ లైన్ లో ఉంటాయన్నారు. దివ్యాంగ ఓటర్ల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు మానిటరింగ్ టీములు పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. 15 %ంర్, 15 టర్% టీం లు పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఇప్పటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2.83 కోట్ల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

Mcc ఉల్లంఘనలకు పాల్పడ్డ 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.

సోషల్ మీడియాలో మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రచారం చేస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

ఓటర్ల సౌలభ్యం కోసం %జుజ×% నిర్ణయాలు

ఈ సారి ఎన్నికలలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌకర్యార్థం పలు నూతన విధానాలను చేపట్టిందన్నారు.

పోటీలో ఉన్న అభ్యర్థులను సరిగ్గా గుర్తించేందుకు వీలుగా బ్యాలెట్ యూనిట్లలలో ఉంచే పేపర్ లో అభ్యర్థుల ఫోటోలను కలర్ లో ముద్రించనుందని తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ అసిస్టెంట్ కేంద్రమును పెడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

అలాగే ప్రతి పోలింగ్ లొకేషన్ లో మొబైల్ డిపాజిట్ కౌంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై

ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులలో ఓటర్ల సీరియల్ నంబర్ ,పార్ట్ నంబర్ ను పెద్ద అక్షరాలతో, స్పష్టంగా చదవడానికి వీలుగా ముంద్రిస్తుందన్నారు.

BLO ల చేతనే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ

ఓటర్ ఇన్ఫర్మేషన్ సిప్లని బూత్ లెవెల్ అధికారులే ఓటర్లకు పంపిణీ చేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. వీటి ముద్రణ పూర్తయిందని రేపటి నుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

బిఎల్ఓ కాకుండా ఇతరులు ఎవరు పంపిణీ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ... స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా, ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో పారా మిలిటరీ ఫోర్స్ ను మోహరిస్తారని తెలిపారు.

పాత్రికేయుల సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, విజిలెన్స్ asp నరసింహ రెడ్డి, వెస్ట్ జోన్ DCP శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ అపూర్వ రావు , పిఆర్ఓ దశరథం తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌కం బ్యాక్ ఇండియా.. మోదీ కొత్త వ్యూహం!

అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. తన 2.0 పాలనలో హామీల అమలుకు ప్రపంచ దేశాలతోపాటు ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లినవారిని ఇబ్బందులు పెడుతున్నారు. మొదట అక్రమంగా వెళ్లినవారిని గుర్తించి పంపించారు. ఇప్పుడు హెచ్?1బీ వీసాపై ఉంటున్నవారిపై అధిక ఫీజుల భారం మోపుతున్నారు. కొత్త హెచ్?1బీ వీసాల జారీపై ఆంక్షలు విధించారు. అమెరికా కంపెనీలు ఉద్యోగాల్లో అమెరికన్లకే మొదటి ప్రధాన్యం ఇవ్వాలని హుకూం జారీ చేశారు. యూనివర్సిటీల నిధుల్లో కోత విధించారు. వీటి ప్రభావం ఎక్కువగా భారత్, చైనాపై పడుతోంది. భారతీయ విద్యార్థులు, ఐటీ నిపుణులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నత విద్యా వ్యవస్థపై ట్రంప్ పరిపాలన ఆంక్షలు విధించడం భారతీయ పరిశోధకులు, విద్యావేత్తలకు కొత్త అవకాశాలు తెలిపింది. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో స్థిరపడిన భారత మూలాల నిపుణులను దేశానికి తీసుకురావడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తోంది. ఇది దేశీయ ఆవిష్కరణలను బలపరచడానికి ఒక వ్యూహాత్మక చర్యగా కనిపిస్తోంది.డొనాల్డ్ ట్రంప్ పరిపాలన 'కాంపాక్ట్ ఫర్ అకాడమిక్ ఎక్సెలెన్స్' అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇది యూనివర్సిటీలకు ఫెడరల్ నిధులను ఆధారాలుగా మారుస్తుంది. విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితులు, జాతి లేదా లింగ ఆధారిత చేరికలపై నిషేధాలు, ఫీజు ఆక్షేపణలు వంటి షరతులు విధించబడుతున్నాయి. హార్వర్డ్ వంటి ప్రముఖ సంస్థలకు బిలియన్ల డాలర్ల గ్రాంట్లు ఆపేశారు, ఇది విద్యా స్వాతంత్ర్యానికి ఆటంకం కలిగిస్తోందని విమర్శకులు అంటున్నారు. ఈ మార్పులు భారతీయ నిపుణులకు ఉద్యోగ అవకాశాలను తగ్గించాయి. దీంతో భారత్ వారిని తిరిగి తీసుకురావడానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. ఈ కొత్త పథకం విదేశాల్లో విజయవంతమైన భారతీయ మూలాల 'స్టార్ ఫ్యాకల్టీ'ని లక్ష్యంగా చేసుకుంది. వారు దేశంలో నిర్దిష్ట కాలం పరిశోధన చేసి, ఐఐటీలు, డీఎస్టీ, డీబీటీ కింది ల్యాబ్‌లలో పూర్తి స్థిరపడేలా ప్రోత్సహిస్తుంది. ఈ ప్రణాళిక క్యాబినెట్ ఆమోదం పొందిన తర్వాత అమలు అవుతుంది.ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం ఈ ప్రక్రియకు నాయకత్వం వహిస్తోంది. ఉన్నత విద్యా శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం, బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ నిపుణులతో సమావేశాలు జరుగుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్లు చర్చల్లో పాల్గొన్నారు. ప్రారంభంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో 12?14 ముఖ్య రంగాలపై దృష్టి పెట్టనున్నారు. జాతీయ అభివృద్ధికి కీలకమైన ఈ రంగాలు ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఎంపిక చేయబడ్డాయి.ఈ పథకం భారత్‌ను ప్రపంచ ప్రతిభా ఆకర్షణలో ముందు నిలుపుతుంది. విదేశాల్లో ఉన్న నిపుణులను తిరిగి తీసుకురావడం ద్వారా పరిశోధనా సామర్థ్యాన్ని పెంచి, సహకారాలను బలోపేతం చేస్తుంది. దీర్ఘకాలిక బంధాలు ఏర్పడటం ద్వారా దేశీయ విద్యా వ్యవస్థకు గ్లోబల్ మాన్యం పెరుగుతుంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్ మాజీ డైరెక్టర్ చింతన్ వైష్ణవ్ ప్రకారం, 'భావోద్వేగ సాన్నిహిత్యం, సులభమైన అమలు' ద్వారా ప్రతిభలను ఆకర్షించవచ్చు. ప్రభుత్వం నుంచి లేదా విద్యా శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇది అనిశ్చితిని పెంచుతోంది.ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులకు వీసా నిబంధనలను కఠినతరం చేస్తోంది. దీని ప్రకారం, విద్యార్థులు 4 సంవత్సరాలకు మించి అమెరికాలో ఉండటానికి వీలుండదు. ఈ ప్రతిపాదన భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది. భారత ప్రభుత్వం కెనడా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి దేశాలతో కలిసి భారతీయ విద్యార్థులకు అనుకూలమైన విధానాలను రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. అలాగే మోదీ జపాన్ పర్యటనలో ఇండియా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కూడా జరిగింది. ఇది జపాన్ అభివృద్ధికి కూడా తొడ్పడనుంది. ఐదేళ్లలో 50 వేల మంది నైపుణ్యం కలిగిన అర్ధనైపుణ్య కార్మికులను భారతదేశం నుంచి జపాన్‌కు పంపాలని నిర్ణయించారు. దీని ద్వారా జపాన్ ఎదుర్కొంటున్న కార్మికుల కొరత సమస్యను పరిష్కరించడానికి భారత్ సహాయపడుతుంది. అలాగే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యను తగ్గించడానికి దేశీయ విద్యా సంస్థలలో నాణ్యత, పరిశోధనలను మెరుగుపరచడంపై ఇండియా దృష్టి సారించింది. వీసా విధానాలపై అమెరికా ప్రభుత్వంతో దౌత్య స్థాయిలో చర్చలు జరపడానికి ఇప్పటికీ భారత్ సిద్ధంగా ఉం భారత్‌లో ప్రొఫెసర్ వేతనాలు (సుమారు 38 వేల డాలర్లు) అమెరికా (1.3?2 లక్షల డాలర్లు)తో పోలిస్తే తక్కువగా ఉండటం, బ్యూరోక్రటిక్ అడ్డంకులు, పరిమిత నిధులు, దీర్ఘకాలిక కాంట్రాక్టుల లోపం వంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించకపోతే, పథకం పరిమిత ప్రభావానికి మాత్రమే పరిమితమవుతుంది. ఈ ప్రణాళిక భారత్‌లో విద్యా?పరిశోధనా రంగానికి ఒక కీలక మలుపు. కానీ అమలు బలోపేతంపై ఆధారపడి ఉంటుంది. గ్లోబల్ పోటీలో భారత్ ముందుండాలంటే, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

# ఈసీఐ మార్గదర్శకాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్

హైదరాబాద్, అక్టోబర్ 24, 2025:భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు %ణ=జ% సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ తో పాటు ఎన్నికల సామాగ్రి భద్రపరిచేందుకు , లెక్కింపు కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన DRC (Distribution, Reception, Counting) సెంటర్, స్ట్రాంగ్‌రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకుడు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకుడు సంజీవ్ కుమార్ లాల్‌లు శుక్రవారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు.

ఎన్నికల అధికారులు సిద్ధం చేసినలే అవుట్ పరిశీలించారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ, ఈవీఎంల నిల్వ, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై DEO నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11వేల కోట్లతో హ్యామ్ రోడ్లు నిర్మించబోతున్నాం

**మొత్తం 32 ప్యాకేజీల్లో 400 రోడ్లు నిర్మిస్తాం ,హ్యామ్ రోడ్ల టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు పాల్గొనవచ్చు**

**2026 నూతన సంవత్సరంలో హ్యామ్ రోడ్ల పనులు ప్రారంభం అవుతాయి**

**బిల్లుల చెల్లింపుల విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదు,వచ్చే రెండేళ్లలో దేశానికే రోల్ మోడల్ రోడ్లు తెలంగాణలో నిర్మిస్తాం**

**అద్దం లాంటి రోడ్లకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలవబోతుంది,మీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిగా మాటిస్తున్న**

**హ్యామ్ రోడ్ల నిర్మాణంలో,బిల్లుల చెల్లింపులో ఆర్ అండ్ బి శాఖకు పూర్తి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రోడ్ల నిర్మాణం జరిగేటప్పుడు వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేసిన మంత్రి

ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించాలి,డ్రంక్ అండ్ డ్రైవ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ లాంటివి చేయొద్దని కోరిన మంత్రినిర్లక్ష్యపు డ్రైవింగ్ తో ప్రమాదం బారిన పడి.. కన్న తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చవద్దు అని కోరిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారుఆర్ అండ్ బి చిన్న కాంట్రాక్టర్లకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీపి కబురు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి 100 కోట్ల పెండింగ్ బిల్లుల పేమెంట్ కు కృషి చేసిన మంత్రి

మిగతా 50 కోట్ల పెండింగ్ బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తామని హామీ

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుండి పెండింగ్ లో ఉన్న బిల్లులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చిన్న కాంట్రాక్టర్లకు భరోసానిచ్చిన మంత్రి

ఏళ్ల తరబడి పెండింగ్ లో బిల్లులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,అందుకు కృషి చేసిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెల్పిన బిల్డర్స్ అసోసియేషన్

# మంటల్లో కాలిపోయిన ప్రైవేట్ బస్సు

కర్నూలు, అక్టోబరు 24, కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళుతున్న బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది.

ఈ ఘటనలో కొందరు ప్రయాణికులు చనిపోయినట్లు, మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. గతంలో ఇలాంటి ప్రమాదమే మహబూబ్‌నగర్‌లో జరిగి భారీ ప్రాణనష్టం జరిగిన విషయం తెలిసిందే.కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర శుక్రవారం తెల్లవారజామున కావేరి ప్రైవేట్ ట్రావెల్స్‌కు చెందిన బస్సుకు మంటలు అంటుకున్నాయి. ముందు బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి.. ఆ తర్వాత క్రమంగా బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. కొద్దిసేపట్లోనే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు చనిపోయినట్లు తెలుస్తోంది.. పలువురికి గాయాలు కాగా వారందరిని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. అయితే బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు జిల్లా ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు.ఈ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వీరిలో 12 మంది బస్సు ఎమర్జెన్సీ డోర్ పగులగొట్టి బయటపడ్డారని చెబుతున్నారు.. మిగిలినవారి పరిస్థితి ఏంటి అనేది క్లారిటీ లేదు. ఈ ప్రమాదం నుంచి బస్సు డ్రైవర్, క్లీనర్ తప్పించుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కర్నూలుకు 20 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనను అధికారులు దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎస్‌తో పాటు ఇతర అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగం అంతా ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. క్షతగాత్రులకు, బాధితులకు అవసరమైన సహకారం అందించాలని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారు

మంత్రి లోకేష్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగ్భ్రాంతి

కర్నూలు జిల్లాలో జరిగి బస్సు ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. తనను తీవ్రంగా కలచివేసిందనిజ.. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు

**ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ**

**ప్రమాదం ఎలా జరిగిందో తేల్చేందుకే 4 బృందాలు**

**హోం మంత్రి అనిత**

కర్నూలు :

ప్రమాదం నుంచి 27 మంది సురక్షితంగా బయటపడ్డారు. 19 మంది ప్రాణాలు కోల్పోయారు. బస్సు డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నాడు.. ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని హోం మంత్రి అనిత అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.

అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. టూవీలర్ను బస్సు ఢీకొనడంతో మంటలు చెలరేగాయి.. ప్రమాదం ఎలా జరిగిందో తేల్చేందుకే 4 బృందాలు పనిచేస్తున్నాయి. ఏపీకి చెందిన మృతులకు రూ.5 లక్షలు, గాయపడ్డవారికి రూ.2 లక్షలు ఎక్స్గ్రేషియా అందిస్తాం. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు కూడా వాళ్ల ప్రయాణికులకు ఎక్స్గ్రేషియా ఇస్తున్నాయని అన్నారు.

ఉదయం 6 గంటలకు ఘటనాస్థలికి వచ్చి పరిస్థితిని సమీక్షించాం. బస్సులో 36 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులు ఉన్నారు.. మృతుల్లో బాపట్ల, నెల్లూరు, కోనసీమ జిల్లాల వాళ్లు ఉన్నారు. ఒక మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉంది.. గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు కాలిపోయాయి. మృతదేహాలు గుర్తించేందుకు బృందాలు ఏర్పాటు చేశాం.. ప్రమాదంపై 16 ఫోరెన్సిక్ బృందాలు ఏర్పాటు చేశాం. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నాం.. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి అని అన్నారు.

బస్సుకు ఆలిండియా పర్మిట్, ఫిట్నెస్ పత్రాలు ఉన్నాయి.. నిందితులు అందరిపై చర్యలు ఉంటాయి.. ఇప్పటికే కేసులు పెట్టాం. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.. ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని అన్నారు.

**కర్నూల్ జిల్లా లో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర ద్రిగ్భాంతి కి గురి చేసింది - మంత్రి పొన్నం ప్రభాకర్**

కర్నూల్ లో జరిగిన బస్సు సంఘటన దురదృష్టకరం.. చాలా బాధ కలుగుతుంది

మృతులకు సంతాపం వ్యక్తం చేస్తున్న..

బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి గారు వివరాలు తెలుసుకోవడం జరిగింది

తెలంగాణ ప్రభుత్వం నుండి తక్షణం తీసుకోవాల్సిన చర్యలు ఉంటే రవాణా శాఖ నుండి ఆదేశించాం

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి, కర్నూలు జిల్లా కలెక్టర్ ఎస్పీలతో టెలిఫోన్లో మాట్లాడడం జరిగింది..

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ,తెలంగాణ మధ్య ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణం చేస్తుంటారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం..

త్వరలో ఆంధ్ర ప్రదేశ్ ,కర్ణాటక, తెలంగాణ రవాణా శాఖ మంత్రులం రవాణా శాఖ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేస్తాం

స్పీడ్ లిమిట్ ప్రమాదాలను నివారిస్తుంది ఇలాంటి నిబంధనలు కచ్చితత్వం చేస్తాం

బస్సులపై రోజువారి రవాణా శాఖ చెక్ చేస్తే వేధింపులు అంటున్నారు..ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి

ప్రమాదం జరిగిన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయింది హైదరాబాదు నుండి బెంగళూరు తిరుగుతుంది..

మృతుల కుటుంబాలకు మా సానుభూతి వ్యక్తం చేస్తున్నక్షతగాత్రులకు మంచి చికిత్స అందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరాం

## అన్నిమంచి శకునాలే...

విజయవాడ, అక్టోబరు 24, ఆంధ్రప్రదేశ్ కు అన్నీ శుభశకునాలే. ఒకవైపు విశాఖకు ఐటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం కూడా కుదిరింది. ఇది మిగతా రాష్ట్రాల్లో కూడా చర్చకు దారితీస్తోంది. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒకవైపు విశాఖకు ఐటి పరిశ్రమలు.. ఇంకోవైపు అమరావతికి విదేశీ పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉండగా అక్కడి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా శోభ గ్రూప్ చైర్మన్ పిఎన్సి మీనన్ తో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో అధునాతన లైబ్రరీ ఏర్పాటు కోసం 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించింది శోభ గ్రూప్ ఆఫ్ కంపెనీస్. ఇది నిజంగా అమరావతికి శుభవార్త.ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతిని నిర్మించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. నవ నగరాలను నిర్మించి ప్రపంచ పటంలో అమరావతికి చోటు కల్పించాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకే అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రపంచం గుర్తించేలా నిర్మాణాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వరల్డ్ క్లాసు లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అదే విషయాన్ని తన దుబాయ్ పర్యటనలో శోభ గ్రూప్ చైర్మన్కు చెప్పడంతో ఆయన అంగీకరించారు. 100 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి4 కార్యక్రమం గురించి కూడా ఆయనకు వివరించారు సీఎం చంద్రబాబు.అమరావతిలో 150 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ లైబ్రరీ నిర్మాణం ప్రారంభించిన 24 నెలల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. దీంతో పాటుగా రాష్ట్రంలోని 175 శాసనసభ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీల ఏర్పాటుకు నిర్ణయించారు. కొత్త జిల్లాల ప్రాతిపదికన మోడల్ లైబ్రరీల నిర్మాణం ఉండనుంది. పెద్ద ఎత్తున దాతల సహకారంతో లైబ్రరీల ఏర్పాటుకు నిర్ణయించింది. విశాఖలో 20 కోట్ల రూపాయలతో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటుంది. అయితే అమరావతిలో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి ఒక అంతర్జాతీయ సంస్థ రూ.100 కోట్లు విరాళంగా ప్రకటించడం మాత్రం ఒక రికార్డ్.

# ఒక్కొక్కరూ దూరమవుతున్నారా

ఒంగోలు, అక్టోబరు 24, కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వ్యవహారం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. అసలు ఆయన పార్టీలో ఉన్నారా? లేదా? అన్న అనుమానం వైసీపీ నేతల్లో కలుగుతుంది. వైసీపీలో మాత్రం యాక్టివ్ గా లేరని మాత్రం ఖచ్చితంగా చెప్పాలి. ఒక రకంగా చూస్తే మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల నుంచి వైదొలగారా? లేక ఇతర పార్టీల వైపు చూస్తున్నారా? అన్న అనుమానం ఆ పార్టీ నేతలకు కూడా కలుగుతుంది. మానుగుంట మహీధర్ రెడ్డి కుటుంబానికి మంచి పట్టున్న నియోజకవర్గంలో వైసీపీ కార్యక్రమాలు సక్రమంగా జరగకపోవడం పై కూడా పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డికి టిక్కెట్ కూడా దక్కలేదు ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఒకప్పుడు ప్రకాశం జిల్లాలో ఉన్న నియోజకవర్గం కందుకూరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983 నుంచి చూస్తే ఈ నియోకవర్గంలో టీడీపీ అంత సానుకూల పరిస్థితులు లేవు. 1983 నుంచి 2024 వరకు జరిగిన ఎనిమిది ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 1994, 1999, 2024 ఎన్నికల్లో మాత్రమే విజయం సాధించింది. కందుకూరు నియోజకవర్గం మానుగుంట ఫ్యామిలీకి కంచుకోటే అని చెప్పాలి. మానుగుంట ఫ్యామిలీకి చెందిన మానుగుంట మహీధర్ రెడ్డి, ఆయన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడ నుంచి చెరో మూడు సార్లు మొత్తంగా ఆరు సార్లు విజయం సాధించారు. మానుగుంట మహీధర్ రెడ్డి తండ్రి మానుగుంట ఆదినారాయణ రెడ్డి 1972లో ఇండిపెండెంట్‌గా విజయం సాధించారు. 1983, 1985లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభంజనం వీచినా కందుకూరులో మాత్రం ఆదినారాయణ రెడ్డి విజయం సాధించారు.

గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో... అయితే గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కందుకూరు టిక్కెట్ ను మానుగుంట మహీధర్ రెడ్డికి కాదని బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఇచ్చారు. ఆయనను కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండగా అక్కడి నుంచి మార్చి కందుకూరు టిక్కెట్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎక్కువగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. ఇటీవల తిరిగి జగన్ మానుగుంట మహీధర్ రెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నించినా సున్నితంగా తిరస్కరించారంటున్నారు. ఇటీవల జరిగిన కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్య విషయంలోనూ మానుగుంట మహీధర్ రెడ్డి కనిపించకపోవడం కూడా ఈ ఊహాగానాలకు మరింత ప్రచారాన్ని పెంచింది. మొత్తం మీద ఒక కీలక నేత, పట్టున్న నేత మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల్లో ఉంటారా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు.

# టార్గెట్ అనిత

శ్రీకాకుళం, అక్టోబరు 24, వైసీపీ నేతలకు హోంమంత్రి వంగలపూడి అనిత టార్గెట్ అయ్యారనిపిస్తుంది. తరచూ వంగలపూడి అనిత జగన్ ను ఏకవచనంతో సంభోదించడంతో పాటు జగన్ ను పులివెందుల ఎమ్మెల్యేగా పదే పదే అనిత మాట్లాడుతుండటతో వైసీపీ నేతలు ఆమెను లక్ష్యంగా చేసుకున్నారన్న అభిప్రాయంలో టీడీపీ నాయకత్వం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఏదో ఒక ఘటన జరుగుతుంది. హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడల్లా వైసీపీ నేతలు వెంటనే అక్కడకు వాలిపోయి శాంతిభద్రతల సమస్య అంటూ గళమెత్తుతున్నారు. కందుకూరులో వాహనంతో తొక్కించి చంపిన ఘటన కావచ్చు. తునిలో బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన కావచ్చు. అనిత పైనే వైసీపీ నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు.. ఇక వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ పై కూడా వైసీపీ అక్కడి మత్స్యకారులకు అండగా నిలిచింది. అక్కడి మత్స్యకారులు తమ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ అవసరం లేదని ఆందోళన చేస్తున్నారు. అయితే జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నేతలు నిన్న రాజయ్యపేట గ్రామానికి వెళ్లారు. అక్కడ బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతు ప్రకటించారు. జగన్ కూడా త్వరలోనే ఈ ప్రాంతంలో పర్యటిస్తారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అంటే నేరుగా హోంమంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావు పేట నియోజకవర్గంలో జగన్ పర్యటన మరింత హీట్ ను పెంచుతుందని భావిస్తున్నారు. మరొకవైపు రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నా, తమ పార్టీ కార్యకర్తలపై నమోదవుతున్న అక్రమ కేసులతో పాటు, పలు అంశాలు వైసీపీ అధినేత జగన్ పై చేస్తున్న విమర్శలు హోంమంత్రి అనితను లక్ష్యంగా చేసుకున్నారని టీడీపీ నేతలు అంటున్నారు.అయితే వైసీపీ నేతలు మాత్రం తాము వంగలపూడి అనితను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటామని, ఒక ఘటన జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఖచ్చితంగా స్పందిస్తామని, హోంమంత్రిగా ఎవరున్నా తమ రియాక్షన్ అలాగే ఉంటుందని, ఇందులో ప్రత్యేకించి ఒకరిని లక్ష్యంగా చేసుకునేది ఉండదని వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తం మీద వైసీపీ వర్సెస్ వంగలపూడి అంటూ సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ మాత్రం పెద్దయెత్తున కామెంట్స్ పెడుతుంది.

# కొలికపూడి పై చర్యలకు రంగం సిద్ధం

విజయవాడ, అక్టోబరు 24, రాజకీయాలలో ఉన్నప్పుడు ఒక మాటకు కట్టుబడి ఉండాలి. ఒక పార్టీ గుర్తు మీద గెలిచినప్పుడు.. పార్టీ విధానాలకు లోబడి పని చేయాలి. అలా కాకుండా గెలిచిన తర్వాత నా ఇష్టం వచ్చినట్టు చేస్తా.. నాకు నచ్చినట్టు ఉంటా.. అని అంటే కుదరదు. ప్రస్తుతం ఏపీలోని టిడిపి లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

ముఖ్యంగా ఆ పార్టీ తిరువూరు ఎమ్మెల్యే అడ్డగోలుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే ఒకసారి ఆయన అధినేత ఆగ్రహాన్ని చవిచూశారు. ఇప్పుడు ఏకంగా మరింత కవ్వింపు చర్యలకు దిగారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తిరువూరు నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాసరావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. అంతకుముందు శ్రీనివాసరావు కొన్ని ప్రైవేట్ న్యూస్ చానల్స్ డిబేట్ల లో పాల్గొనేవారు. విషయ పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు కు చంద్రబాబు టికెట్ ఇచ్చారు. వైసిపి పరిపాలనపై విసుగు చెందిన ప్రజలు శ్రీనివాసరావుకు జై కొట్టారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఏదో ఒక వివాదంలో శ్రీనివాసరావు ఉంటూనే ఉన్నారు.. అప్పట్లో టిడిపి నేత రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేశారు. ఏకంగా ధర్నా చేసి తిరువూరులో సంచలనం సృష్టించారు. దానిని మర్చిపోయిన తర్వాత ఇంకా కొన్ని భూ వివాదాలలో వేలు పెట్టారు. ఇవన్నీ కూడా పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిపోయాయి. దీనికి తోడు ఆయన వ్యవహార శైలి కూడా కింది స్థాయి కార్యకర్తలకు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల కాలంలో శ్రీనివాసరావు మీద అధిష్టానానికి విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. అప్పట్లో రమేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు ఆందోళన చేసినప్పుడు.. వైసిపి అనుకూల మీడియా విపరీతమైన ప్రచారం కల్పించింది.

శ్రీనివాసరావుతో అప్పట్లో చంద్రబాబు మాట్లాడారు. ఆ తర్వాత సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అంతటితోనే శ్రీనివాసరావు ఆగలేదు.

ఇప్పుడు ఏకంగా విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని పై శ్రీనివాసరావు విమర్శలు చేశారు. ఇందులో డబ్బుల వ్యవహారాన్ని తెరపైకి తీసుకురావడంతో ఒక్కసారిగా సంచలనంగా మారింది.తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తాను చిన్నికి ఐదు కోట్లు ఇచ్చినట్టు శ్రీనివాసరావు ఆరోపించారు. బ్యాంకు స్టేట్మెంట్ కూడా వాట్సాప్ పెట్టారు.. అనేక పర్యాయాలు తాను డబ్బులు పంపించినట్టు అందులో శ్రీనివాసరావు పేర్కొన్నారు. అయితే దీనిపై చిన్ని కూడా స్పందించారు. దొంగే దొంగని అరుస్తున్నాడని.. ఆ ఆరోపణలపై సాక్ష్యాలు కూడా ఇవ్వాలని చిన్ని డిమాండ్ చేశారు. తాను డబ్బులు సంపాదించుకోవాలనుకుంటే తిరువూరు దాకా అవసరం లేదని.. ఎలాంటి వ్యాపారాలు చేసిన సరే డబ్బులు వస్తాయని చిన్ని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై శ్రీనివాసరావు, చిన్నిని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం ఎన్టీఆర్ భవన్ కు రావాలని ఆదేశాలు జారీ చేశారు.టిడిపి అనుకూల మీడియా మాత్రం శ్రీనివాసరావు వ్యవహర శైలిపై మరో విధంగా కథనాలను ప్రసారం చేస్తోంది. శ్రీనివాసరావుకు ఇప్పటికే అనేక అవకాశాలను చంద్రబాబు ఇచ్చారని.. ఇకపై ఇచ్చే ప్రసక్తి లేదని.. పార్టీ నుంచి బయటికి పంపించడమే మిగిలి ఉందని చెబుతున్నాయి. దీంతో శ్రీనివాసరావుకు ఉద్వాసన తప్పదని తెలుస్తోంది. అయితే శ్రీనివాసరావును బయటికి పంపించే విషయంపై ఇంతవరకు టిడిపి అధికారికంగా ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చంద్రబాబు విదేశాలలో ఉన్నారు. శ్రీనివాసరావు వ్యవహారంపై ప్రభుత్వం నుంచి ఒక క్లారిటీ రావాలంటే ఇంకా కాస్త సమయం పడుతుందని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ శ్రీనివాసరావు వల్ల కూటమి ప్రభుత్వానికి ఇబ్బంది తప్పడం లేదని సమాచారం.

# 4 గంటల్లో సింగపూర్...

విజయవాడ, అక్టోబరు 24, ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయి. మరోవైపు ప్రైవేటు సంస్థలకు కేటాయించిన భూముల్లో నిర్మాణాలు ప్రారంభించాయి. ఒకేసారి 12 ప్రధాన బ్యాంకుల కేంద్ర కార్యాలయాల నిర్మాణం ప్రారంభం కానుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సమక్షంలో వాటికి శంకుస్థాపన జరగనుంది. ప్రపంచ దిగ్గజ పర్యాటక సంస్థలు అమరావతికి వస్తున్నాయి. పేరు మోసిన హోటళ్ల నిర్మాణం కూడా జరగనుంది. ఇటువంటి తరుణంలో విజయవాడ విమానాశ్రయానికి ప్రముఖుల తాకిడి పెరిగింది. అందుకే కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. పలు ప్రైవేటు విమానయాన సంస్థలు సైతం కొత్త సర్వీసులు నడిపేందుకు ముందుకు వస్తున్నాయి. ఆక్యుపెన్సికి అనుగుణంగా సర్వీసుల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటున్నారు. తాజాగా ఇండిగో సంస్థ సింగపూర్ కు డైరెక్ట్ ఫ్లైట్ను ప్రారంభించింది. ఎందుకు ముహూర్తంతో పాటుగా టికెట్ ధర, విమాన వేళలను సైతం సంస్థ ప్రకటించింది. తద్వారా నాలుగు గంటల్లో సింగపూర్ కు వెళ్లే అవకాశం దక్కుతోంది.సింగపూర్ తో ఏపీకి ప్రత్యేక అనుబంధం ఉంది. అక్కడ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువ. ఏపీకి చెందిన లక్షలాది మంది అక్కడ స్థిరపడ్డారు. వర్తక, వాణిజ్య అవకాశాలు కూడా అక్కడ ఎక్కువ. ఈ తరుణంలో సింగపూర్ కు విమాన రాకపోకలు పెరిగాయి. దీనిని గుర్తించిన ఇండిగో సంస్థ విజయవాడ నుంచి నేరుగా సింగపూర్ కు విమాన సర్వీసులు ప్రారంభించనుంది. నవంబర్ 15 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. దీనికి సంబంధించిన చార్జీలు, టైమింగ్స్ ను సైతం ప్రకటించారు.సామాన్య మధ్య తరగతి ప్రజల అవసరాల దృష్ట్యా టికెట్ ధరలను అందుబాటులోకి ఉంచింది ఇంటికివ సంస్థ. టికెట్ ధరను ఎనిమిది వేల రూపాయలుగా నిర్ణయించింది. సింగపూర్ నుంచి బయలుదేరే విమానం ఉదయం 7:45 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటుంది. అదే విమానం ఉదయం 10 గంటలకు తిరిగి బయలుదేరుతుంది. మధ్యాహ్నం రెండు ఐదు గంటలకు సింగపూర్ లోని సాంగి విమానాశ్రయానికి చేరుకుంటుంది. ప్రయాణ సమయం కేవలం నాలుగు గంటల మాత్రమే. ఇప్పటికే ఈ విమానానికి సంబంధించిన టిక్కెట్ల విక్రయాలు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వారంలో మూడు రోజులపాటు మాత్రమే ఈ సర్వీసులు నడవనున్నాయి. మంగళవారం, గురువారం, శనివారం మాత్రమే ఈ విమానాలు నడుస్తాయి. 180 నుంచి 230 సీట్ల సామర్థ్యం వరకు ఉంటుంది. అయితే ప్రయాణికుల రద్దీ పెరిగితే మాత్రం ఇండిగో విమాన సర్వీసుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## భారత్ బంద్కు మావోయిస్టుల పిలుపు..

## సరిహద్దుల్లో హై అలర్ట్

హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం భారత్ బంద్కు పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. బంద్ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తెలంగాణా, ఆంధ్ర, ఛత్తీస్ గడ్ సరిహద్దులో హై అలెర్ట్ ప్రకటించి, పెద్ద ఎత్తున భద్రతా బలగాలు, పోలీసులు మోహరించారు. ఈ మేరకు ఏజెన్సీ ప్రాంత ప్రజాప్రతినిధులను మైదాన ప్రాంతాలకు వెళ్లాలని సూచించినట్లు సమాచారం.

# గూగుల్ డేటా సెంటర్.. వంద అనుమానాలు

విశాఖపట్టణం, అక్టోబరు 24, గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్పామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్ట్రిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇచ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ ఏఐ సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25టీఎంసీ అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సుల్లో ఉన్న సమాచారం ప్రకారం 1 ఉచి డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్‌ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు. కానీ పైన చర్చించిన మిగిలిన విషయాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు.

# మరో సర్జికల్ స్ట్రైక్ అడుగులు

ముంబై, అక్టోబరు 24, (న్యూస్ పల్స్) ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళ్తుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది. అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తిరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో చూపించాం. పాకిస్తాన్ దేశానికి జన్మనివ్వగలిగిన ఇండియా.. అవసరమైతే ఏమైనా చేస్తున్నారని నిరూపించింది. అందువల్లే పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిది. అనవసరంగా మా దేశాన్ని గెలికితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని" కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ దేశానికి మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోంది.

ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ దేశానికి చుక్కలు చూపిస్తోంది. పాకిస్తాన్ సైనికులను దారుణంగా హతమార్చుతోంది.

సరిహద్దుల వద్ద ఆఫ్ఘనిస్తాన్ భీకరంగా కాల్పులు జరుపుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ దేశం పైకి భారత్ గనుక ఆపరేషన్ సిందూర్ లేదా సర్జికల్ స్ట్రైక్స్ ను చేపడితే పరిస్థితి మరో విధంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ లో భాగమయ్యే అవకాశాన్ని కొట్టి పారేయలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# మరింత బలపడనున్నత్రివిధ దళాలు

న్యూఢిల్లీ అక్టోబరు 24, (న్యూస్ పల్స్) భారత సైన్యం , నౌకాదళం, వైమానిక దళాల కోసం దాదాపు రూ.79 వేల కోట్ల విలువైన కీలక రక్షణ కొనుగోళ్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ కొనుగోలు మండలి ఆమోదం తెలిపింది. తొలి దశ ఆమోదంతో.. దేశ రక్షణ సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి. ఇండియన్ నేవీకి ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రల కోసం 30ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు వంటి వాటి కొనుగోలుకు ఆమోదం లభించింది. ఇక ఇండియన్ ఆర్మీ కోసం.. నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఐ, నిరంతర ఎలక్ట్రానిక్ నిఘా కోసం జీబీఎమ్ఈఎస్, లాజిస్టిక్ మద్దతు కోసం హెచ్ఎంవీల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కోసం సీఎల్ఆర్‌టీఎస్, సీఎల్ఆర్‌డీఎస్ వంటి అత్యాధునిక వ్యవస్థల కొనుగోళ్లకు ఆమోదం లభించింది. భారత నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాలను పెంచడానికి అనేక ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కొనుగోలు చేయడంతో నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ త్రివిధ దళాలతో కలిసి ఆపరేషన్లు చేపట్టగలుగుతుంది. శాంతి పరిరక్షణ, మానవతా సహాయం, విపత్తు ఉపశమనం వంటి మిషన్లలో కూడా ఈ ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్‌లు కీలకం కానున్నాయి. ఇక 30 ఎంఎం నేవల్ సర్ఫేస్ గన్స్ సముద్రంలో తక్కువ తీవ్రత గల ఆపరేషన్లు, సముద్రపు దొంగల నిరోధక పాత్రలలో నౌకాదళం, కోస్ట్ గార్డ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచనున్నాయి. డీఆర్‌డీఓకు చెందిన నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీ దేశీయంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ లైట్‌వెయిట్ టార్పెడోలు.. సంప్రదాయ, అణు, మిడ్జెట్ జలాంతర్గాములను లక్ష్యంగా చేసుకోగలవు. 76 ఎంఎం సూపర్ రాపిడ్ గన్ మౌంట్ కోసం ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సిస్టమ్, స్మార్ట్ మందుగుండు సామగ్రి కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. సైన్యం కోసం భూతల యుద్ధ సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కొనుగోళ్లు సహాయపడనున్నాయి. ట్రాక్డ్ వెర్షన్ అయిన నాగ్ క్షిపణి వ్యవస్థ ఎంకే-ఎఐ కొనుగోలుతో శత్రు యుద్ధ వాహనాలు, బంకర్లు, ఇతర రక్షణ కట్టడాలను సమర్థవంతంగా నియంత్రించే సామర్థ్యం భారత సైన్యానికి లభిస్తుంది. గ్రౌండ్ బేస్డ్ మొబైల్ ఈఎల్ఐఎన్‌టీ ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ వ్యవస్థ శత్రువుల ఎమిటర్‌ల నుంచి నిరంతర నిఘా సమాచారాన్ని సేకరించి అందిస్తుంది. మెటీరియల్ హ్యాండ్లింగ్ క్రేన్‌తో కూడిన ఈ హై మొబిలిటీ వెహికల్స్ వివిధ భౌగోళిక ప్రాంతాల్లో సైన్యానికి లాజిస్టిక్ మద్దతును గణనీయంగా మెరుగుపరుస్తాయి. భారత వైమానిక దళం కోసం కొలాబరేటివ్ లాంగ్ రేంజ్ టార్గెట్ సాచురేషన్/డిస్ట్రక్షన్ సిస్టమ్ ప్రతిపాదనకు రక్షణ శాఖ ఆమోదం కల్పించింది. ఈ వ్యవస్థ స్వతంత్రంగా టేకాఫ్, ల్యాండింగ్, నావిగేటింగ్, లక్ష్యాన్ని గుర్తించడం, మిషన్ ఏరియాలో పేలోడ్‌ను అందించడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటుంది.

# బుల్లితెరపై బిలియనీర్

ముంబై, అక్టోబరు 24, (న్యూస్ పల్స్) బిల్‌గేట్స్.. పరిచయం అక్కరలేని పేరు. ప్రపంచ కుబేరుల్లో ఒకరు. మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు. గతేడాది భారత్‌లో పర్యటించిన బిల్‌గేట్స్ చాయ్‌వాలాతో ఫొటోలు దిగి ఆశ్చర్యపర్చాడు. ఇక బిల్‌గేట్స్‌కు మన ఐటీ నిపుణులు అంటే ఎక్కువ ఇష్టం. భారత్‌తో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న బిల్‌గేట్స్.. త్వరలో బుల్లితెరపై మెరవబోతున్నాడు. హిందీ టెలివిజన్‌లో అత్యధిక ప్రజాదరణ పొందిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్ సిరీస్‌లో ప్రధాన పాత్రలో కనిపించే స్మృతి ఇరానీతో కలిసి మైక్రోసాఫ్ట్ సహ స్థాపకుడు బిల్ గేట్స్ కలిసి నటించబోతున్నారు. స్మృతి ఇరానీ, బిల్ గేట్స్ మధ్య సీరియల్‌లో జరగబోయే వీడియో కాల్ సన్నివేశం గర్భిణీ స్త్రీలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో చిత్రీకరించబడింది. ఇది కేవలం కథానూబంధం కాదు, సమాజానికి ఉపయోగకరమైన సందేశం చేరవేయాలన్న ప్రయత్నం. బిల్ గేట్స్ ఫౌండేషన్ భారతదేశంలో ప్రజా ఆరోగ్య కార్యక్రమాలకు భిన్న మార్గాల్లో సహకరిస్తోంది. ఆయన సీరియల్‌లో భాగమవడం ఈ సామాజిక బాధ్యతల విస్తరణగా భావించవచ్చు. వినోదం అనే ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రజా ఆరోగ్యం వంటి కీలక అంశానికి సానుకూల దృష్టిని ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం. సాధారణంగా బిజినెస్ లేదా టెక్నాలజీ రంగం వ్యక్తులు టీవీ సీరియల్స్‌లో కనిపించడం చాలా అరుదు. ఈ ప్రసారం తర్వాత క్యాంపెయిన్‌ల రూపంలో మరిన్ని సామాజిక అంశాలను టెలివిజన్ కంటెంట్‌లో అనుసంధానం చేసే అవకాశాలు పెరగవచ్చు. చిన్న తెరపై ఈ కొత్త మేళవింపు ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా నిలవడం ఖాయం.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధి కూలీల సేవలు

ఖమ్మం, అక్టోబరు 24, తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టే పనులను గుర్తించే ప్రక్రియ ముమ్మరమైంది. ఈ లక్ష్యంగా అక్టోబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను నిర్వహిస్తున్నారు. ఈ పనుల గుర్తింపు ప్రక్రియను నవంబర్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు. వాస్తవానికి.. ఈ గ్రామసభలను ఈ నెల 2వ తేదీ నుంచే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. ఆ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల సాధ్యం కాలేదు. తాజాగా.. అధికారులు సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాలలో జాబ్‌కార్డులు కలిగిన కూలీల సంఖ్యకు అనుగుణంగా పనులను గుర్తిస్తారు. ఉపాధి పథకం కింద సాధారణంగా 250 రకాల పనులు నిర్వహించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల వంటి కొన్ని ప్రాంతాలలో 39 రకాల పనులు చేసేందుకే అనుమతి ఉందని అధికారులు తెలిపారు. ఈ గుర్తించిన పనులకు ప్రజాభిప్రాయంప్రకారం ఆమోదం తీసుకుంటారు. ఆ తరువాత.. ఈ ప్రతిపాదనలను మండల పరిషత్తుకు, ఆపై జిల్లా స్థాయి అధికారులకు పంపి తుది ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఇప్పటికే గుర్తించిన పనులను 2026 మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయాలి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్తగా గుర్తించిన పనులను మొదలు పెట్టాల్సి ఉంటుంది. ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా పక్కా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఏపీడీ రవి పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా ఉపాధి హామీ కూలీల సేవలను వినియోగించుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేలు జరగటమే కాకుండా.. నిర్మాణాలు కూడా వేగంగా ఊపందుకునే అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకం కింద సాధారణంగా నీటి కుంటలు, పూడికతీత పిచ్చి మొక్కల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం , పశువుల పాకలు, పంచాయతీ నర్సరీల్లో మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం , పశుగ్రాసం పెంపకం , నీటి మళ్లింపు కాలువలు , సీసీ రహదారులు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వంటి పనులు చేపడతారు. రైతులు, కూలీలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# చిక్కుల్లో పడ్డ ఉదయ్ నిధి



చెన్నై అక్టోబరు 24, (న్యూస్ పల్స్)తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చిక్కుల్లో పడ్డారు. ఇన్‌స్టాగ్రామ్‌లో బిగ్‌బాస్ నటి గ్లామర్ ఫోటోలను రీపోస్ట్ చేశారు. అయితే వెంటనే గుర్తించి.. వాటిని డిలీట్ చేసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయనిధి స్టాలిన్ రీపోస్ట్‌ను నెటిజన్లు.. అప్పటికే స్క్రీన్‌షాట్లు తీసి నెట్టింట వైరల్ చేశారు. దీంతో డిప్యూటీ సీఎంపై సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఇక ఇది పొరపాటున జరిగిందని ఉదయనిధి స్టాలిన్ ఫ్యాన్స్ పోస్ట్‌లు పెడుతున్నారు. రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర ప్రముఖులు సోషల్ మీడియాలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే నెటిజన్ల చేతిలో ట్రోల్స్, మీమ్స్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. వాళ్లు చేసే పోస్ట్‌లు, పెట్టే ఫోటోలు, షేర్లు, కామెంట్ల విషయంలో.. ఇలా ప్రతీ ఒక్కటి ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. ఏ చిన్న పొరపాటు చేసి దొరికిపోయినా.. ఆ తర్వాత పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. అలాంటి ఘటనే ఇప్పుడు జరిగింది. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ .. మరోసారి వార్తల్లోకి ఎక్కారు. బిగ్‌బాస్ కంటెస్టెంట్ నివాషిని కృష్ణన్ గ్లామరస్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పొరపాటున రీపోస్ట్ చేయడంతో నెటిజన్లకు చిక్కి ట్రోల్స్‌కు గురవుతున్నారు. అయితే ఆ రీపోస్ట్‌ను ఉదయనిధి స్టాలిన్ వెంటనే డిలీట్ చేసినా.. ఈ స్క్రీన్‌షాట్లు మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తమిళ బిగ్‌బాస్ 6 ద్వారా గుర్తింపు పొందిన నటి, మోడల్.. నివాషిని కృష్ణన్.. తనకు సంబంధించిన కొన్ని గ్లామరస్ ఫోటోలను ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. ఉదయనిధి స్టాలిన్ వాటిని రీపోస్ట్ చేశారు. దీంతో ఈ వ్యవహారం.. సోషల్ మీడియాలో ప్రముఖులు పాటించాల్సిన అప్రమత్తతను మరోసారి గుర్తు చేసింది. ఇక ఈ రీపోస్ట్‌ను వెంటనే గుర్తించిన నెటిజన్లు.. స్క్రీన్‌షాట్లు తీసి వైరల్ చేశారు. దీంతో తాను చేసిన పొరపాటును గుర్తించిన ఉదయనిధి స్టాలిన్.. వెంటనే ఆ పోస్ట్‌ను డిలీట్ చేసినా.. అప్పటికే అది సోషల్ మీడియా మొత్తం చక్కర్లు కొట్టింది. దీంతో నెటిజన్లు మీమ్స్, జోకులతో ఉదయనిధి స్టాలిన్‌ను ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. నివాషిని కృష్ణన్‌కు డీఎంకే పార్టీలోకి స్వాగతం పలుకుతూ కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. ఈ దెబ్బకు నివాషిని కృష్ణన్.. తన పోస్ట్‌కు కామెంట్లను ఆఫ్ చేశారు. అయినప్పటికీ ఈ వివాదంపై ట్రోలింగ్ మాత్రం ఆగలేదు. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. అక్కడి రాజకీయాలు ఇప్పటికే హీటెక్కగా.. ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు.. ఉదయనిధి స్టాలిన్‌కు డీఎంకే కార్యకర్తలు, అభిమానులు మద్దతుగా నిలిచారు. అది కేవలం పొరపాటున చేసిన రీపోస్ట్ మాత్రమేనని.. ఎలాంటి ఉద్దేశం లేదని వారు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా అది అంత వర్కవుట్ కాలేదు. తమిళనాడు మూలాలు ఉన్నప్పటికీ.. నివాషిని కృష్ణన్ సింగపూర్‌లో మోడల్‌గా పనిచేస్తున్నారు. అక్కడ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. ఆమె తమిళ బిగ్‌బాస్ ఆరో సీజన్‌లో కామనర్ (సాధారణ వ్యక్తి) గా పాల్గొన్నారు. అంతే కాకుండా ఓహో ఎంతన్ బేబీ అనే సినిమాలోనూ నివాషిని కృష్ణ నటించారు.

# లిక్కర్ లెక్కలు... కొడుకు కోసం జూపల్లి...

హైదరాబాద్, అక్టోబరు 24, తెలంగాణ ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని హామీ ఇచ్చి.. ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపించడం లేదు. పైగా రోజుకొక వివాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకన అవుతోంది. ఇటీవల మినిస్టర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం ఏర్పడిన విషయం తెలిసిందే. ఇది సద్దుమణిగిన తర్వాత తెరపైకి మరో వివాదం వచ్చింది. ఈసారి ఏకంగా ఒక ఐఏఎస్ అధికారి వాలంటరీ రిజైన్ కు సంబంధించింది. ఆ అధికారి ఏదో కావాలని వీఆర్ఎస్ తీసుకోలేదు. దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ కారణాలే తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి.లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ విషయంలో తెలంగాణలో కలకలం రేగింది. ఎక్సైజ్ శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్న ఐఏఎస్ సయ్యద్ రిజ్వీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడం కలకలం రేపుతోంది. డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు తన మాటను ఖాతరు చేయడం లేదని, ఆదేశాలను పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ లేఖలో ఆరోపించారాయన. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు మంత్రి జూపల్లి. ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఇద్దరూ తన ఆదేశాల్ని పట్టించుకోకుండా? విధులకు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నది మంత్రి బాధ. అయితే? లేఖ తర్వాత ఈ ఎపిసోడ్ కొత్త మలుపు తిరిగింది. మంత్రి తనమీద సీఎస్‌కు ఫిర్యాదు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి?.స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ వీఆర్ఎస్‌కు అనుమతిస్తూ? సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు కూడా. అంతలోనే ఇంకో ట్విస్ట్ ఇచ్చారు మంత్రి. వీఆర్ఎస్‌కు రిజ్వీ పెట్టుకున్న దరఖాస్తును ఆమోదించ వద్దంటూ? సీఎస్‌కు మరో లేఖ రాశారాయన. ఈ నెల 31 నుంచి రిజ్వీ పదవీ విరమణ అమల్లోకి వస్తుందని బుధవారమే ఉత్తర్వులు కూడా జారీ చేసేశారు చీఫ్ సెక్రెటరీ.క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రెండో లేఖ ఇటు రాజకీయ వర్గాలు, అటు బ్యూరోక్రాట్స్‌లో చర్చనీయాంశం అయింది. మంత్రి లేఖతో ఒక్కసారిగా ఎక్సైజ్ శాఖలో అంతర్గత విభేదాలు బయటపడ్డట్టయింది. రిజ్వీ వీఆర్ఎస్‌కు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొద్దంటూ? సీఎస్‌తో వదిలిపెట్టకుండా ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా మంత్రి జూపల్లి లేఖ రాయడం ఇంకా కాక పెంచుతోంది. తన విషయంలో రిజ్వీ అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా? అక్రమాలకు పాల్పడ్డారంటూ తాజా లేఖలో ఆరోపించారు జూపల్లి.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. మంత్రిగా తన విధులకు కూడా ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. మద్యం బాటిళ్లపై సెక్యూరిటీ కోసం వేసే హోలోగ్రామ్ స్టిక్కర్ల కాంట్రాక్టును 11 ఏళ్లుగా ఒకే కంపెనీకి ఇస్తున్నారని, మరింత భద్రతతో, లేబుల్స్ మార్చి టెండర్లు పిలవాలని చెప్పినా కనీసం పట్టించుకోలేదని, మళ్లీ పాత వారికే కాంట్రాక్టు కట్టబెట్టారని లేఖలో ప్రస్తావించారు జూపల్లి.ఇక చిట్టి సృజన్ కేసులో బకాయిలతో పాటు కాంపౌండింగ్ ఫీజు విషయంలో ఇచ్చిన సూచనలను రిజ్వీ పెడచెవిన పెట్టారని తెలిపారు. క్యాఫికార్న్ బ్లెండర్స్ నుంచి 6 కోట్ల 15 లక్షల రూపాయల్ని డెమరేజ్ చార్జీల కింద చట్టవిరుద్ధంగా వసూలుకు సంబంధించిన ఫైల్స్ ఇవ్వడానికి కూడా నిరాకరించారంటూ ఫైర్ అయ్యారు మినిస్టర్. టీజీబీసీఎల్ ఎండీ అడిగినా వివరాలు ఇవ్వకపోవడం దారుణమని, ఏబీడీ లిమిటెడ్ కంపెనీ మద్యం ఉత్పత్తి, గరిష్ట అమ్మకం ధర విషయంలో చేసిన జాప్యంతో సర్కార్ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందంటూ? సీఎం, సీఎస్‌కు రాసిన లేఖలో ఆరోపించారు జూపల్లి కృష్ణారావు. మరోవైపు లేబుల్స్, హోలోగ్రామ్ టెండర్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకే నడుచుకున్నామని? ఉన్నతాధికారుల సూచనల ప్రకారం ఫైల్స్ మూవ్ చేశామంటున్నారు ఆఫీసర్స్. తెలంగాణ ప్రభుత్వానికి నష్టం వాటిల్లే పనులు చేయలేదని? విధుల పట్ల నిర్లక్ష్యం వహించ లేదని చెబుతున్నారు. మంత్రి ఆదేశాలపై సీఎంవో అధికారులకు ఎప్పుడో సమాచారం ఇచ్చామని వివరణ ఇస్తున్నారు. ఈ పరిణామ క్రమంలో రిజ్వీ వీఆర్ఎస్‌పై ప్రభుత్వం ఎలా ముందుకు వెళ్తుందోనన్నది ఆసక్తిగా మారింది. అంతేకాదు వాలంటరీ రిటైర్మెంట్ కు దరఖాస్తు చేసిన రిజ్వీ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు జరపాలని.. ఆయన దరఖాస్తును పక్కన పెట్టాలని కృష్ణారావు ఆ లేఖలో కోరారు. అంతేకాదు రిజ్వీ వ్యవహార శైలి వల్ల తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు తీవ్రంగా నష్టం వాటిలిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం గురించి రకరకాల చర్చలు జరుగుతున్నాయి. రిజ్వీ కి ఇంకా మూడు సంవత్సరాల పదవి కాలం ఉంది. అయినప్పటికీ ఆయన వీఆర్ఎస్ తీసుకోవడం పట్ల రకరకాల చర్చలు జరుగుతున్నాయి.మద్యం మీద హోలోగ్రామ్ టెండర్ విషయంలో ప్రభుత్వంలోని ఓ కీలక నాయకుడు తన అల్లుడికి ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఓ మంత్రి కూడా తన కుమారుడికి ఈ టెండర్ ఇవ్వాలని సదరు అధికారి మీద ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. అందువల్లే రిజ్వీ తట్టుకోలేక వాలంటరీ రిటర్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. రిజ్వీ వ్యవహార శైలి పట్ల ఇప్పటికే మంత్రి కృష్ణారావు ఆగ్రహం గా ఉన్నారు. చీఫ్ సెక్రటరీ కి లేఖ కూడా రాశారు.. ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రిజ్వీ భేటీ అయ్యారు. అంతేకాదు క్యాబినెట్ సమావేశానికి ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ఆయన హాజరయ్యారు. ఈ పరిణామాలన్నీ తెలంగాణ రాజకీయాలలో అత్యంత చర్చకు దారితీస్తున్నాయి. అయితే ఈ వ్యవహారం ఎక్కడికి దారితీస్తుంది? అనే ప్రశ్న కు త్వరలోనే సమాధానం లభించనుంది.

# అర్బన్ ప్రాంతాల్లో జీ ప్లస్ వన్

వరంగల్, అక్టోబరు 24, పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఉన్న తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలకు ఇల్ల విషయంలో సాయం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన జారీ చేశారు.

ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ పథకం వర్తింపజేస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పక్కా ఇంటి వసతిని కల్పించేలా ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేస్తున్నాం. కనీసం 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జి ప్లస్ 1 తరహాలో ఇంటిని నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం.

గ్రౌండ్ ఫ్లోర్లో 200 చదరపు అడుగులు మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగులు నిర్మించుకునేలా ఈ మేరకు జీవో ఎంస్ నె 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేశాం." పట్టణ ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతోపాటు, స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇచ్చామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు పక్కా ఇంటి వసతి కోసం కొద్ది కాలంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధ్యయనం చేశామని వెల్లడించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, నగరాల్లోని పేదలు సొంత ఇంటిని నిర్మించుకోడానికి తగిన స్థలం లేక, అరకొర వసతులతో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారి కోసం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనేక మంది 60 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలోని రేకుల షెడ్లు, ఇతరత్రా తాత్కాలిక ఏర్పాట్లతో జీవిస్తున్నారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఆర్‌సిసి స్లాబుతో పక్కా ఇంటిని నిర్మించాలంటే తగిన స్థలం అందుబాటులో లేదన్నారు.

ఈ సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రాంతాల్లో జి ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతినిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశల వారీగా నిర్మాణపు పనుల స్థాయిని బట్టి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.జి+1 విధానంలో పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులు 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో , 70 అడుగుల విస్తీర్ణంలో వేర్వేరుగా రెండు గదులతోపాటు, కనీసం 35.5 చదరపు అడుగుల్లో వంటగదిని నిర్మించుకోవాలి, ప్రతి ఇంటికి ప్రత్యేకంగా టాయిలెట్, బాత్ రూంలు తప్పనిసరిగా ఉండాలని, ఈ ఇంటి నిర్మాణం ఆర్ సిసి స్లాబ్ తో ఉండాలని, ఇందుకు సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్లకు డిఇఇ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.మొదటి అంతస్తు ? రూఫ్ లెవల్ వరకు నిర్మాణం అయితే రూ. 1 లక్ష , అటు తరువాత గ్రౌండ్ ఫ్లోర్ ? రూఫ్ వేసిన తరువాత రూ.1 లక్ష, ఆపైన ఫస్ట్ ఫ్లోర్‌లో కాలమ్స్, స్లాబ్, గోడల నిర్మాణాలు పూర్తి అయితే రూ.2 లక్షలను, ఇంటి నిర్మాణపు పూర్తి అయిన తరువాత మరో లక్ష రూపాయలను విడుదల చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక ఎత్తు అయితే, పట్టణ ప్రాంతాల్లో మరో ఎత్తు అని, ఇది ప్రభుత్వానికి ఒక సవాల్ అని దీనిని దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# బోనస్ అడ్డంకులకు చెక్..

నిజామాబాద్, అక్టోబరు 24, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోంది

అక్రమ మార్గాలు..

మరో వైపు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సన్నబియ్యం పక్కదారి పడుతున్నట్టు సమాచారం అందుతోంది. నిత్యం నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దళారులు వెంకటియ తండా , గిరిపురం ,చిల్లంచర్ల, గ్రామాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నా, సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించడం లేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అన్నపూర్ణగా విరాజిల్లుతున్నా, ప్రభుత్వం ఉచితం గా ఇస్తున్న ఈ బియ్యం కొందరి కక్కుర్తి కారణంగా లాభార్జనకు సాధనంగా మారుతోం ది. మరిపెడ మండలం నుండి సూర్యాపేట జిల్లా వంటి సరిహద్దు ప్రాంతాలకు ఈ బి య్యాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు సమాచారం. నల్లబజారులో సాగుతున్న ఈ వ్యా పారంలో, మార్కెట్లో కిలో రూ.50 నుంచి రూ.90 వరకు పలుకుతున్న సన్నబియ్యాన్ని దళారులు రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కేవలం రూ.10 నుండి రూ.15 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. పేదల ఆకలిని పెట్టుబడి గా మార్చుకొని ఈ దందా గిరిపురం,అనేపురం, చిల్లంచర్ల కేంద్రంగా సాగుతోంది.సేకరించిన ఈ బియ్యాన్ని కాకరావయి ప్రాంతా నికి భారీఎత్తున చేరవేసి, అధిక ధరలకు అమ్ముకుంటూ లాభాలను ఆర్జిస్తున్నారు. దళారుల ముఠా చాకచక్యంగా ఈ అక్రమ రవాణాను నడుపుతున్నా, అధికారులు కేవ లం నామమాత్రపు చర్యలు తీసుకుని, చేతు లు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నా యి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, పేదల సరుకును దోచుకుంటున్న ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారు లు వెంటనే మేల్కొని ఈ సన్నబియ్యం దారి మళ్లింపును పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.సన్నబియాన్ని ప్రతి ఒక్కరు అమ్ముకుంటున్నారు.అలా అమ్ముకోకుండా తినటం వల్ల లబ్ధిదారులకు చాలా ఆరోగ్యంగా ఉంటుంది. దాంట్లో ఒక రకమైన బాల పోషకాలు కలిగిన మెడిసిన్ ఉంటుంది. కాబట్టి దాన్ని తినటం లబ్ధిదారులు ఆరోగ్యకరంగా ఉంటారు.

# ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం

హైదరాబాద్, అక్టోబరు 24, హైదరాబాద్ శివారులోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి దూలపల్లి పారిశ్రామిక వాడలో గురువారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. క్రౌన్ పాలిమర్ పరిశ్రమలో షాట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్ని మాపక సిబ్బంది ఘటన స్థలం చేరుకొని మంటలను 10 గంటలు శ్రమించి 5 ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. సరియైన ఫైర్ సేఫ్టీ లేకపోవడమే? ఇంతటి పెద్ద అగ్ని ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. 5 ఫైర్ ఇంజిన్లు, ఒక రోబో మిషన్, 2 అంతస్తులకు ఫైర్ అంటుకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బందితో పాటు డిఆర్ఎఫ్ సిబ్బంది, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సహకారంతో మంటలు ఆదుపులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. క్రౌన్ పాలిమర్ పరిశ్రమకు సరైన ఫైర్ సేఫ్టీ లేకపోవడమే ఈ అగ్ని ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ప్రమాదం జరిగిన బిల్డింగ్ స్టీల్ ప్లేస్ త్రీ ఫ్లోర్స్ ఉండడం పైప్ లైన్‌తో ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ నామమాత్రపు అనుమతులతో ఈ పరిశ్రమ నడుస్తున్నట్టు సమాచారం. జీడిమెట్ల పారిశ్రామిక వాడ మరియు దూలపల్లి పారిశ్రామికవాడలో అనేక కంపెనీలలో కంపెనీకి తగ్గట్టుగా సరియైన ఫైర్ సేఫ్టీ లేకపోవడం ఇలాంటి భారీ అగ్ని ప్రమాదాలకు దారితీస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తారని ఫైర్ అధికారులపై ఫైర్ అవుతున్నారు. తర్వాత వెళ్లిపోతారని పట్టించుకోరని అంటున్నారు. కొన్ని కంపెనీలకు ఫైర్ ఎన్ఓసీలు లేకుండా కూడా నడిపిస్తున్నారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించిన ఘటనలు అనేకంగా జరిగిన అటు అధికారులు కావచ్చు ఇటు కంపెనీ యాజమాన్యాలు కావచ్చు తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే ఈ అగ్ని ప్రమాదాలకు కారణమని స్థానికులు తెలిపారు. ఒక కంపెనీ ప్రారంభిస్తున్నారు అని అంటే కంపెనీకి సంబంధించిన ఎన్వోసీలు ప్రతి డిపార్ట్మెంట్ నుంచి ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ వచ్చి పరిశీలించాలి. ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు సరిగ్గా చేయకపోవడమే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అ?తున్నాయని స్థానికులు తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్ అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడే వచ్చి హడావుడి చేయడం షరా మామూలుగా మారింది. క్రౌన్ పాలిమర్ కంపెనీల్లో ఆస్తి నష్టమే జరిగింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణాష్టం జరగలేదు. ప్రాణనాష్టం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహిస్తారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కంపెనీల్లో ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఉంది? కంపెనీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సరిగా ఉన్నాయా లేవా అని అధికారులు వచ్చి తరచూ తనిఖీలు నిర్వహిస్తే బాగుంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. క్రౌన్ పాలిమర్ కంపెనీ పైన సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

# కాటేస్తున్న కల్తీ కల్లు

నిజామాబాద్, అక్టోబరు 24, కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు.అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోంది.కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్తీ కల్లు తాగి చనిపోయిన సంఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి.. అధికారులు హడావుడి చేసినా.. పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.కల్తీ కల్లులో కలిపే రసాయనాలు మనుషుల మరణానికి దారితీస్తాయి. లేదా దీర్ఘకాలికంగా శరీరంలోని అవయవాలను పూర్తిగా దెబ్బతీసి మృతికి కారణం అవుతున్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల మనుషులకు చాలా దుష్ప్రభావాలు ఉంటాయి. కొందరికి వెంటనే మరికొందరికి దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కల్తీ కళ్ళు సేవించి 19 ఏళ్ల యువకుడు మృతి తాజాగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట మండలంలో, జరుగుతున్న కల్తీ కళ్ళు విషయం వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటన మరోసారి.. చర్చకు దారితీసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామానికి చెందిన ధ్యాకమొల్ల,కుమార్ అనే 19 సంవత్సరాలు యువకుడు కూలి పని చేసుకుంటూ కల్తీ కల్లు సేవించడం వల్లే మృతుడి చావుకి కారణమని పరిసర ప్రాంతంలోని ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యానికి బానిసై,కల్తీ కల్లు తాగి కుటుంబ సభ్యులను తరుచూ బాధపెట్టేవాడు.మృతిడికి,పెళ్లి కాలేదు.మృతుడికి అన్న నాగరాజు ,హైదారాబాద్ లో కూలి పనులు చేసుకుని జీవిస్తాడు.మృతుడి మరణం తో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు స్థానికులు తెలిపారు. కనీసం అధికారులు ఇకనైనా యువకులను మత్తుకు అలవాటు పడకుండా కల్తీ కల్లుకాటుకు మృత్యువాత పడకుండా కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.కల్తీ కల్లు విక్రయిస్తున్న దుకాణ యజమానులపై ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలను కాపాడవలసిన అధికారం ఆప్కారి శాఖకు ఉన్నదని, గ్రామాలలో చెట్లనుండి గీసిన కళ్ళు కరువై చెత్త కంపెనీల నుండి కెమికల్ ద్వారా రసాయనాలు తీసుకొచ్చి మత్తుకు యువతను బానిసను చేస్తూ కాసులు జమ చేసుకుంటూ ప్రజల ప్రాణాల ఉసురు పోసుకుంటున్న,కల్తీ కల్లు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# బస్సు దగ్ధం ఘటన దురదృష్టకరం పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం



అమరావతి హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న వేమూరు ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ అన్నారు. . ఈ ఘటనలో ఇప్పటికే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం తరపున సూచించడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.

# రైతులకు కూలీ కష్టాలు

అదిలాబాద్, అక్టోబరు 24, పత్తిని ఏరేందుకు కూలీలు దొరక్క రైతులకు తిప్పలు తప్పడం లేదు. అనేక మంది కూలీలు వ్యవసాయ పనులకు దూ రం కావడం... ఇతర పనుల్లో నిమగ్నం కావ డం వంటి సమస్య రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది. చాలామంది ఎవరి పొలంలో వారే పనులు చేసుకోవడంతో పత్తి తీసేందుకు పల్లెల్లో కూలీలు దొరకని పరిస్థితి కని పిస్తోంది. ఫలితంగా కూలీల కోసం ఆదిలాబాద్ జిల్లా రైతులు పొరుగున ఉన్న మహా రాష్ట్రకు పరుగులు పెడుతున్నారు. అక్కడి కూలీ ధర కంటే అధికంగా చెల్లిస్తామని చెపు తూ ఇక్కడకు తీసుకొస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో రవాణా చార్జీలు సైతం రైతు లే భరిస్తున్నారు.ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 10.66 లక్షల ఎకరాల్లో రైతులు పంట సాగు చేస్తున్నారు. తాజాగా పత్తి పగిలి ఏరేందుకు సిద్ధంగా ఉండటం.. స్థానికంగా కూలీలు దొరక్కపోవడంతో ఉమ్మడి జిల్లాకు చెందిన అనేక మంది రైతులు పొరుగు రాష్ట్రానికి పరుగులు తీస్తున్నారు. సరిహద్దు గ్రామాలతో పాటు కొంత కిన్వాట్, బొందిడి, మాం డ్వి, బోరి ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. కిలో పత్తి తీసేందుకు రూ.10 చెల్లించడంతో పాటు వారు స్థానికంగా కొన్ని రోజుల పాటు నివసించేందుకు నివాసాలు ఏర్పాటు చేయడం.. రేషన్ బియ్యం సైతం సమకూర్చడం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మరికొన్ని పల్లెలకు మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రోజువారీగా ఆటో చార్జీలు చెల్లిస్తూ కూలీలను తీసుకొస్తున్నారు. వీరితో పాటు ఆదిలాబాద్ వంటి పట్టణాల నుంచి సైతం వందల సం ఖ్యలో పత్తి తీసేందుకు పల్లెలకు వెళ్తున్నారు.ఏటా ఎదురవుతున్న కూలీల కొరత రైతులకు ఆర్థిక భారాన్ని తెచ్చి పెడుతోంది. కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ పత్తికి మద్దతు ధర రూ.8,110 చెల్లించడం, తేమ శాతం కారణంగా మార్కెట్‌లో ధరలో భారీగా కోత పడుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నా రు. మరోపక్క ఎరువులు, విత్తనాల ధరలు పెరగడంతో పాటు పంట పెట్టుబడి భారీగా పెరిగిపోవడం, వర్షాలతో దిగుబడి లేక మార్కెట్లో సరైన ధర రాక పోవ డంతో తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నారు. పత్తి తీయడంతో పాటు కలుపు తీయడం, రసాయన ఎరువులు పిచికారి చేయడం తదితర పనులు చేయించేందుకు సైతం కూలీలకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇటీవల కలెక్టరేట్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశం లో రైతులు పత్తి సాగులో ఎదుర వుతున్న కష్టాలను అధికారుల ఎదుట ఏకరువు పెట్టారు. కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా లో అధికమంది రైతులు పత్తి పంటను నమ్ముకొని నష్టాలను భరిస్తున్నారు.

పది ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నాను. కానీ అధిక వర్షాల కారణంగా పూత రాలిపోవడంతో పాటు పత్తి కాయలు మురిగిపోయి నష్టం జరిగింది. మిగిలిన పత్తి కాయలు పగిలి పంట చేతికి వస్తున్న సమయంలో పత్తి ఏరడానికి కూలీల కొరత అధికంగా ఉంది. కిలో పది రూపాయల చొప్పున ఏరిపిద్దామన్న స్థానికంగా కూలీలు దొరకడం లేదు. గత్యంతరం లేని పరిస్థితి లో పొరుగు రాష్ట్రం నుంచి కూలీలను తీసుకురావాల్సి వస్తోంది.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి గాదరి కిషోర్ కు లేదు

## క్షమాపణలు చెప్పకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి

## పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

## పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ శవయాత్ర

## గాధరి కిషోర్ దిష్టిబొమ్మను దహనం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి (ధర్మపురి): తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదని పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల ఎస్సీ సెల్ నాయకులు విమర్శించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు నిరసన వ్యక్తం చేసి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలను



ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పై బుధవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వాఖ్యలను నిరసిస్తూ ఎస్సీ సెల్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు శవయాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆంధ్ర నాయకుల సంకలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరాడని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ... ఆంధ్ర నాయకులకు కాంట్రాక్టులు ఇచ్చి కమిషన్ల కోసం సంక నాకింది మీ నాయకుడు కేసీఆర్ కాదా అంటూ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయకుండా మోసం చేసినప్పుడు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసినప్పుడు, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని మోసం చేసినప్పుడు, దళిత బంధు పేరిట దగా చేసినప్పుడు, మీ ఆత్మ గౌరవం ఏమైందని అంటూ గాదరి కిషోర్ చేసిన వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు దిష్టి బొమ్మతో శవయాత్ర చేపట్టి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఏఎంసి గొల్లపల్లి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నంచర్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిటిసి కదారి సుప్రియ-తిరుపతి, నంచర్ల మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, మాజీ సర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బొడ్డు రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు దీకొండ మహేందర్, నాంపెల్లి దుర్గాప్రసాద్, బొమ్మేన దయాకర్, బాలే అంజయ్య, మొదుంపెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


# బస్సు ప్రమాద ఘటనలో నెల్లూరు జిల్లా వాసులు నలుగురు మృతి



నెల్లూరు వింజమూరు మండలం గోళ్లవారిపల్లికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. బస్సు ప్రమాద ఘటనలో గొల్ల రమేష్ (37), అనూష (32), మనీష్ (12), మన్విత (10) మృతి చెందారు. కంపెనీ ట్రిప్పులో భాగంగా కుటుంబసభ్యులు కలిసి హైదరాబాద్ వెళ్లిన రమేష్, హైదరాబాద్ నుంచి తిరిగి వెళ్తుండగా కర్నూలు జిల్లా ప్రమాదంలో మృతి చెందారు. ఒకేసారి నలుగురి మృతితో గోళ్లవారిపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# గో రక్షక్ ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## విశ్వహిందూ పరిషత్ డిమాండ్



హైదరాబాద్ గోవులను కాపాడటానికి వెళ్లిన ప్రశాంత్ సింగ్ అలియాస్ సోనూ సింగ్ పై ఇబ్రహీం గ్యాంగ్ కాల్పులు జరపడం అమానుషమని నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఖైరతాబాద్ చౌరస్తా పై విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు కాల్పులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. రాష్ట్రంలో గన్ కల్చర్ తాండవిస్తుందని...ప్రభుత్వం అరికట్టకపోతే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ భజరంగ్ దళ్ కార్యకర్తలు కర్రలతో రోడ్డు మీదకు వస్తే ఎలా ఉంటుందోనన్ని ఉహించుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ పై అధికారులు తప్పుడు ఆరోపణలు చేయడం కరెక్టు కాదని తెలిపారు.

# కర్నూలు బస్సు ప్రమాదం.. ప్రయాణికుల పూర్తి జాబితా ఇది...!

కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కాలి బూడిదైన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో తాజా సమాచారం ప్రకారం 11 మంది మృతదేహాలను ఇప్పటి వరకు వెలికితీశారు.మరికొందరి ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది. అయితే, ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణిస్తున్న వారి జాబితా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ బస్సులో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి(27), కీర్తి(30), పంకజ్(28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్(27), ఆకాశ్(31), గిరిరావు (48), బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహ్ (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41) రమేష్(30) అతడి ముగ్గురు కుటుంబ సభ్యులు, అనూష(22), మహ్మద్ ఖైజర్ (51), దీపక్ కుమార్ (24), అన్డోజ్ నవీన్‌కుమార్ (26), ప్రశాంత్ (32), ఎం.సత్యనారాయణ(28), మేఘనాథ్ (25), వేణు గుండ (33), చరిత్ (21), చందన మంగ (23), సంధ్యారాణి మంగ (43), గ్లోరియా ఎల్లెస శ్యామ్ (28), జయసూర్య(24), హారిక (30), శ్రీహర్ష (24), శివ (24), శ్రీనివాస రెడ్డి (40), సుబ్రహ్మణ్యం (26), కె.అశోక్ (27), ఎం.జి.రామారెడ్డి (50), ఉమాపతి (32), అమృత్ కుమార్ (18), వేణుగోపాల్‌రెడ్డి (24) ఉన్నారు.కా?గా, బస్సు ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్‌ను బ్రేక్ చేసి మృత్యుంజయులుగా బయటపడిన వారిలో జయసూర్య, రామిరెడ్డి, అకీరా, వేణుగోపాల్ రెడ్డి, హారిక, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్ కుమార్, అఖిల్, జస్మిత, రమేశ్, సుబ్రమణ్యం ఉన్నారు. అయితే, ఫోరెన్సిక్ నిపుణులు డెడ్‌బాడీల శాంపిల్స్ సేకరించి ఆఔం టెస్టులు చేశాకే.. మృతుల వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది.

# ఉధృతంగా ప్రవహిస్తున్న ఊళ్ల వాగు

నెల్లూరు గోపనపాలెం సమీపంలోని ఊళ్ల వాగు ప్రమాద స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జలదంకి మండలంలోని తిమ్మసముద్రం గట్టుపల్లి కేశవరం గోపన్న పాలెం తదితర గ్రామాల ప్రజలు జలదంకి, కావలికి రావాలంటే ఈ వాగు దాటాల్సి వస్తోంది. పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు, పాఠశాలలకు వెళ్లాల్సిన ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ముందు జాగ్రత్త చర్య గా జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా ప్రమాదాలు జరగకుండా పోలీసులను పర్యవేక్షించేందుకు నియమించారు. చామదల నేరెళ్ల వాగులో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకుని వాహనాల రాకపోకలను నిలిపివేశారు



# ఏపీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

## విద్యార్థులను భవిష్యత్ నైపుణ్యాలకు సిద్ధం చేసేందుకు లీప్ విధానం
## మెల్‌బోర్న్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): ఆంధ్రప్రదేశ్ లో 2029 నాటికి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థను తయారుచేయడమే లక్ష్యంగా పలు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ (ఒబబితీజీటవ) ఆధ్వర్యాన మెల్‌బోర్న్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో స్టడీ మెల్‌బోర్న్, విక్టోరియన్ ఎడ్యుకేషన్, స్కిల్ ఇనిస్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (ఒఇంఖ) కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. మేం అమలు చేస్తున్న లీప్ కార్యక్రమం విద్యారంగంలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తోంది. అంతర్జాతీయస్థాయి ఉత్తమ బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. 21వ శతాబ్దపు నైపుణ్యాలకు విద్యార్థులను సన్నద్ధం చేయడమే మా లక్ష్యం. సాంప్రదాయ విధానాలకు స్వస్తి చెబుతూ... ఆట ఆధారిత పాఠ్యాంశాలు, ఏఐ ఆధారిత పరిష్కారాలతో బోధనా శిక్షణ, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఈఓఔ) వంటి వినూత్న కార్యక్రమాలను లీప్ ప్రోగ్రామ్ లో అమలు చేస్తున్నాం. ఏఐ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులను టెక్నికల్, లీడర్ షిప్, రియల్ లైఫ్ నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి ఫలితాల ఆధారిత విధానం అమలుకు శ్రీకారం చుట్టాం. ఔఇఖ 2020 లక్ష్యాలకు అనుగుణంగా సవరించిన పాఠ్యాంశాలు, భవిష్యత్ నైపుణ్యాలు, డిజిటల్ ఎడ్యుకేషన్ ద్వారా సమగ్ర అభ్యాసం కొత్త విధానంలో అంతర్భాగంగా ఉన్నాయని చెప్పారు. అన్ని స్థాయిల్లో నైతిక విలువలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా పాఠ్యాంశాలు ప్రవేశపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు. స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రతి ఏటా 170 దేశాల నుంచి 1.75 లక్షల మందికి పైగా అంతర్జాతీయ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం విక్టోరియా వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చైనా, భారత్, వియత్నాం, నేపాల్ నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు వస్తున్నట్లు చెప్పారు. వీరిద్వారా విక్టోరియా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఐ12.6 బిలియన్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆస్ట్రేలియాలో పోస్ట్ స్టడీ పని అవకాశాలను కోరుకునే విద్యార్థులకు విక్టోరియా గమ్యస్థానంగా ఉందని తెలిపారు. ఆవిష్కరణ, పరిశోధన, సృజనాత్మకతలకు పెద్దపీట వేస్తూ... విక్టోరియాలో చదువుతో పాటు స్కాలర్ షిప్ లు, పని అవకాశాలు వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యార్థులకు విక్టోరియా నెం.1 గమ్యస్థానంగా ఉంది. హైక్వాలిటీ ఎడ్యుకేషన్, కల్చరల్ డైవర్సిటీ, ఉత్సాహభరితమైన జీవనశైలి తమ ప్రత్యేకతలని తెలిపారు. వరల్డ్ మోస్ట్ లివబుల్ సిటీల్లో మెల్ బోర్న్ నెం.1 ర్యాంకు సాధించిందని స్టడీ మెల్‌బోర్న్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెల్‌బోర్న్ యూనివర్సిటీ, మోనాష్ యూనివర్సిటీ, స్విన్ బర్న్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, ఆర్ఎంఐటీ యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృత్యు శకటంబైక్ రూపంలో వచ్చిన మృత్యువు

కర్నూలు, అక్టోబరు 24, కర్నూలు జిల్లాలో శు క్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదం రెండు తెలుగు రాష్ట్రాలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. మరికొద్ది నిమిషాల్లో గమ్యస్థానాలకు చేరుకుంటామని ప్రయాణికుల అనుకుంటుండగా బైక్ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు వారిని తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లింది. గురువారం రాత్రి 43 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయల్దేరిన ట్రావెట్స్ బస్సులు కర్నూలుకు 10 కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. స్పీడ్‌లో ఉన్న బస్సు అదుపుతప్పి అటుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు కాస్తా బస్సులోకి వ్యాపించాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపి వేశాడు. అయితే ప్రమాద సమయంలో బస్సులోని ప్రయాణికులంతా నిద్రలో ఉన్నారు. డ్రైవర్ బస్సు ఆపడంతో నిద్రలేచిన ప్రయాణికులు.. బస్సులో మంటలను చూసి భయపడిపోయారు. కొందరు వెంటనే బస్సులోని ఎమర్జెన్సీ విండోలు ఓపెన్ చేసుకొని బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మరికొందరు బస్సులోనే చిక్కుకొని ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం నుంచి బయటపడిన వారు తమ కళ్ల ముందే తోటి ప్రయాణికుల ప్రాణాలు బస్సులో కాలిపోతున్నా.. ఏం చేయాలో అర్థంకాక నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ఇలా ప్రమాదం నుంచి తప్పించుకున్న జశ్వంత్ అనే ఒక ప్రయాణికులు మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ విండో లేకపోతే తాను కూడా బస్సులో కాలిపోయే వాడినని తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానిక వాహనదారులు వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.

వెంటనే మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. చాలా సేపు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. బస్సులో కాలిపోయిన మృతదేహాలను వెలికి తీసి హాస్పిటల్‌కు తరలించారు. గాయపడిన వారికి కూడా కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇప్పటి వరకు ప్రమాదంలో 20 మంది వరకు మృతి చెందినట్టు తెలుస్తోంది. వారిలో 19 మృతదేహాలను బస్సు నుంచి వెలికి తీశారు అధికారులు. మృతుల కుటుంబాలకు కేంద్రం ఎక్స్ గ్రేషియాఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు మృతి చెందడం తెలుగు రాష్ట్రాలతో సహా యావత్త దేశాన్నిగ్ర్భాంతికి గురిచేసింది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం చాలా బాధాకరమని ప్రధాని మోదీ అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు.

అలాగే ప్రమాద బాధితులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం ప్రకటించారు. మరోవైపు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

కర్నూలు బస్ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకర ఘటన అని ఆమె అన్నారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షింస్తున్నట్టు రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా రాష్ట్రపతి పోస్ట్ చేశారు

# స్కాన్ చేసి నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించొచ్చు

## ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను గురించి వివరించిన మండల కన్వీనర్ కాసింవలి



నందవరం మండల పరిధిలో ముగతి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ముగతి గ్రామం స్టార్ వైన్స్ షాప్ దగ్గర ఎక్స్చేంజ్ సురక్ష యాప్ గురించి మండల కన్వీనర్ ఖాసింవలీ ఎమ్మిగనూరు ఎక్స్చేంజ్ డిపార్ట్మెంట్ ఎస్సై ఇస్మాయిల్, ఎస్సై నాయుడు వివరిస్తున్నట్లు తెలిపారు..నాణ్యమైన మద్యమే వినియోదారుడికి చేరాలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కొన్న వెంటనే దుకాణం వద్దే మద్యం చెక్ చేసుకునేందుకు వీలు కల్పించింది. ఈక్రమంలోనే ఓ సరికొత్త యాప్‌ను తీసుకువచ్చింది. దీని ద్వారా వినియోగదారుడు తాను కొనే మద్యం అసలైందా... లేక నకిలీదా అనే విషయం అక్కడికక్కడే తెలిసిపోతుంది. యాప్ ద్వారా స్కాన్ చేస్తే చాలు తాను కొన్న లిక్కర్ బాటిల్ సమస్త వివరాలు కస్టమర్ కళ్ల ముందు కనిపించేలా ఈ యాప్‌ను రూపొందించారు. దాని ధర..? ఎక్కడ తయారైంది...?, ఏ బ్రాండ్..? ఏ డిపో నుంచీ సప్లై చేశారు..? ఇలా అన్ని వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. ఇదే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్. విపక్షాలు చేస్తున్న నకిలీ మద్యం గగ్గోలుకు, ఇతర ప్రశ్నలకు ఈ యాప్(ంఖఖ) సమాధానం చెప్పనుంది. ఇది అటు కస్టమర్లు తాము తాగే లిక్కర్ నాణ్యతను తెలుసుకునేందుకు, రిటైల్ దుకాణదారుల అమ్మకాలు తెలుసుకోడానికి ప్రభుత్వం దీన్ని తీసుకొచ్చిందిఎవరైనా ఈ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను సులభంగా వాడొచ్చు. కస్టమర్లు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలోని ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. యాప్ ఇన్‌స్టాల్ అవగానే కస్టమర్, రిటైలర్ ఆప్షన్లు చూపుతుంది. కస్టమర్ ఆప్షన్ ఎంపిక చేయాలి. తర్వాత కస్టమర్లు తాము కొనుగోలు చేసే బాటిల్‌పై ఉన్న హీల్ స్టిక్కర్(హోలోగ్రామ్)ను యాప్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేయగా...కింద సెక్యూరిటీ కోడ్(క్యాప్చా)ను ఎంటర్ చేయగానే ఆ బాటిల్ వివరాలు అన్నీ ప్రత్యక్షం అవుతాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురం గోపాల్, నది కైరవాడి వీరేష్ ,దావీద్ ,లచ్చప్ప, చిన్న రాముడు ,తదితరులు పాల్గొన్నారు

# ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం వార్నింగ్

హైదరాబాద్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ట్రావెల్స్ యజమానులకు మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫిట్నెస్, ఇన్సూరెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని తెలిపారు. బస్సు యజమానుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా జరిగితే.. హత్య నేరం కింద కేసులు పెట్టి లోపలేస్తామని మంత్రి పొన్నం హెచ్చరించారు. స్పీడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు. రవాణా శాఖ తనిఖీలు చేస్తే వేధింపులని ట్రావెల్స్ యజమానులు ఆరోపిస్తున్నారని పొన్నం కీలక వ్యాఖ్యలు చేశారు. దాని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వివరాలు లభించడం లేదని మండిపడ్డారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిషాలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు.

# వీడియో తీసేందుకే శ్రద్ధ

కర్నూలు, అక్టోబరు 24,కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటన తెలుగు రాష్ట్రాలను కలచివేస్తోంది. 20మందికి పైగా ప్రయాణికులు బస్సులోనే దగ్ధమైన తీరు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో హృదయ విదారక దృశ్యాలపై , ఆ సమయంలో అటుగా వెళు తూ చూసిన ప్రత్యక్షి హైమారెడ్డి ఏమంటున్నారంటే.. బస్సు తగలబడుతున్న సమయంలో ఏం జరిగిందో.. ఆమె మాటల్లోనే.. నేను పుట్టపర్తి వెళ్లి హైదరాబాద్ తిరిగి వస్తున్నాను. మార్గంమధ్యలో కర్నూలుకు సమీపంలో రహదారిపై భారీగా ట్రాపిక్ జామ్ అయ్యింది. ఎందుకు ఇంతలా ట్రాఫిక్ ఆగిందని సందేహం వచ్చింది. నా ప్రక్కన కూర్చున్న డ్రైవర్ కు చెప్పడంతో , అక్కడ బస్సు తగలబడిపోతోంది మేడమ్ అన్నాడు. ఏదైనా సహాయం చేద్దాం అని వెంటనే కారు దిగి, కాలుతున్న బస్సు వద్దకు వెళ్లాను. అప్పటికే బస్సు ఎగసిపడుతున్న మంటలలో తగలబడిపోతోంది. కొందరు కింద కూర్చుని ఏడుస్తుంటే, మరికొందరు విపరీతంగా టెన్షన్ పడుతున్నారు. ప్రయాణికులు ఎవరైతే ఆ సమయంలో క్రిందకు దూకేశారో , వారి ఫోన్లు బస్సులోనే ఉండిపోవడంతో కాలిపోయాయి. బస్సు తగలబడుతుంటే.. జనం సెల్ ఫోన్ లో వీడియోలు తీస్తున్నారు..ఓవైపు బస్సు తగలబడుతుంటే సహాయం చేయాల్సిన జనం చోద్యం చూస్తున్నారు. కనీసం సహాయం కోసం ఫోన్లు లేక ప్రయాణికులు బోరున ఏడుస్తుంటే, చుట్టూ ఉన్న జనం మాత్రం తమ సెల్ ఫోన్లలో వీడియోలు తీస్తున్నారు. అంతమంది ఉన్నా, ఎవరూ కనీసం పోలీసులకు కాల్ చేయలేదు. కంగారులో నా కారులో ఫోన్లు మర్చిపోవడంతో మళ్లీ వెనక్కు వెళ్లి కారులో ఫోన్ తీసుకుని కర్నూల్ ఎస్పీతోటు ఎస్బీ ఇన్స్పెక్టర్ కు కాల్ చేశాను. వాళ్లు వెంటనే స్పందించారు. రూరల్ సీఐ బృందంతోపాటు ,ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ సైతం చేరుకున్నాయి. హరీష్ అనే వ్యక్తి అక్కడ బాధితుల్లో ఆరుగురిని ప్రవేటు వాహనాల్లో ఆసుపత్రికి తరలించారు. మరో ఐదుగురి అంబులెన్స్ లో ఎక్కించాము. కాసేపట్లో ఎస్పీ, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.సీట్లలో కూర్చున్న ప్రయాణికులు కూర్చున్నట్లే మాంసపు ముద్దలుగా మారిపోయారు. చాలా దరుణం ఘటన అది. చూస్తే కలచివేసింది. ప్రయాణికులు మాంసపు ముద్దలుగా మారిన పరిస్థితులు చూసి కన్నీళ్లు ఆగలేదు. అస్థిపంజరాలు అలా సీట్లలోనే చూస్తే నా వల్ల కాలేదు. ఎవరైనా కుటుంబ సభ్యులను కోల్పోతే, వారి కష్టం ,కడుపుకోత ఎలా ఉంటుందోనని తట్టుకోలేకపోయాను. సమీపంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద ఆగిపోయి ,అక్కడే స్నానం చేయడం జరిగింది. పోలీసులు సమాయానికి రాకపోయి ఉంటే, కనీసం మిగతావారి ప్రాణాలు కూడా కాపాడలేని పరిస్థితి అక్కడ కనిపించింది.ప్రమాదం జరిగిన సమయంలో విపరీతంగా ట్రా?ఫిక్ ఆగిపోయింది. పోలీసులు సైతం ఆలస్యమైతే ఘటనాల స్థలానికి చేరుకోలేని పరిస్థితి ఉండేది. కాసేపటి ట్రాఫిక్ క్లియర్ చేశారు. మంటలు ఆర్పేందుకు చాలా సమయం పట్టింది. బస్సు క్రింద బైక్ ఉండిపోయింది. బస్సును ఢీ కొన్న బైక్ పై ఉన్న వక్తి రోడ్డు ప్రక్కన పడిపోయాడు. ఇదీ జరిగిందంటూ ఆ సమయంలో హృదయవిధారక దృశ్యాలు కళ్లకు కట్టినట్లు చెప్పి, భావోద్వేగానికి గురైన వీడియో సోషల్ మీడియాలో ప్రత్యక్షసాక్షి హేమ పోస్ట్ చేశారు.

# విక్టోరియా పార్లమెంట్ ను సందర్శించిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



మంథని ప్రతినిధి, ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం విక్టోరియా పార్లమెంట్ ను సందర్శించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ 'లీ తార్లామిస్', పార్లమెంటరీ సెక్రటరీ 'షీనా వాట్' ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెజిస్లేటివ్ ప్రొసీజర్స్, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. శాసనాల తయారీలో పౌరుల భాగస్వామ్యం పెరిగినప్పుడే పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ ను వారికి వివరించారు. ట్రాన్స్‌పరెంట్, టెక్నాలజీ-ఎనేబుల్డ్, సిటిజన్-డ్రివెన్ గవర్నెన్స్ మోడల్స్ రూపకల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. 'తెలంగాణ ? విక్టోరియా' మధ్య ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్‌ను పెంపొందించేందుకు చొరవ చూపాలని కోరారు. ప్రగతిశీల విధానాలను అనుసరిస్తూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న 'తెలంగాణ' లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని 'లీ తార్లామిస్', 'షీనా వాట్' తెలిపారు. 'తెలంగాణ- విక్టోరియా' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మృతులు 20 మందిలో 11 మందిని గుర్తించాం కలెక్టర్

కర్నూలు కల్లూరు మండలం చిన్నటేకూరులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 41 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. 24 వ తేది తెల్లవారుజామున 3, 3-10 గంటల సమయంలో బైక్ ను ఢీకొనడంతో బస్సు నుండి ఇంధనం లీక్ కావడంతో ప్రమాదం జరిగింది 21 మంది సురక్షితంగా ఉన్నారు. మిగిలిన 20 మందిలో 11 మంది మృతదేహాలను గుర్తించడం జరిగింది. మిగిలిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని అన్నారు.

## బస్సును ఢీకొన్న పల్సర్ వాహనదారుడు శివశంకర్(20) మృతి


కర్నూలు బస్సును ఢీకొన్న పల్సర్ వాహనదారుడు శివశంకర్(20) మృతి చెందాడు. మృతుడు శివశంకర్ కర్నూలులోని ప్రజానగర్కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బైక్ ఢీకొన్న తర్వాత 300 మీటర్లు బైక్ను బస్సు లాక్కెళ్లింది. పెళ్లిచూపులు చూస్తున్న సమయంలో శివ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. శివ ఎందుకు బయటకు వెళ్లాడో తెలియదని కుటుంబసభ్యులు చెప్పారు.

## మృతులను గుర్తించేందుకు డీఎన్ఏ టెస్ట్ లు

కర్నూలు, అక్టోబరు 24 మరణించిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాల సేకరిస్తామన్నారు సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి. కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో జరిగిన ప్రైవేటు బస్సు అగ్ని ప్రమాద ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంటుకు ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితులకు అనుగుణంగా ఘటన స్థలం వద్దే భౌతిక కాయాలకు పోస్టుమార్టం నిర్వహించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఫోరెన్సిక్ వైద్యులను ఘటన స్థలానికి పంపించాం. మృతదేహాల తరలింపునకు మహాప్రస్తానం వాహనాలు కూడా సిద్ధంగా ఉన్నాయి. చనిపోయిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ నమూనాలు కూడా సేకరిస్తున్నాం. 12 మంది స్వల్పగాయాలతో ఆసుపత్రిలో చేరారు. ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రుల్లో ఆరుగురు డిశ్చార్జి అయ్యారు. బస్సులో (ఎత్తు) నుంచి దిగడంవల్ల ఒకరికి ఎక్కువ దెబ్బలు తగిలాయి. ఆయన ఆరోగ్య పరిస్తితి నిలకడగానే ఉంది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. కర్నూలులో ట్రావెల్స్ ప్రమాదంపై హెల్ప్ లైన్ నెంబర్స్ ఏర్పాటుకర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన కు సంబంధించి కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నం. 08518-277305కర్నూలుప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంట్రోల్ రూమ్ నం. 9121101059ఘటనా స్థలి వద్ద కంట్రోల్ రూమ్ నం. 9121101061కర్నూలు పోలీస్ ఆఫీసు కంట్రోల్ రూమ్ నం. 9121101075కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి హెల్ప్ డెస్క్ నంబర్లు: 94946098149052951010

# ఫలించిన డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆశయం

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పట్టుదలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం
## రేవంత్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ నూతన పార్టీ భవనం కొరకు గత కొంతకాలంగా పరితపిస్తూ అదే ధ్యాసగా రాష్ట్ర కార్యవర్గాన్ని ఒప్పించి క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపే విధంగా విశ్వ ప్రయత్నాలు చేయగా నేడు రాష్ట్ర క్యాబినెట్ వర్గం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిగారి పట్టుదలను కొనియాడుతూ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా రాజపేట శివారులో ఏ టి సి సెంటర్, ఐటిఐ కాలేజ్ కి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 73/2 లో ఒక ఎకరం స్థలం కేటాయిస్తున్నట్టు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని త్వరలోనే సర్వే పనులు పూర్తి చేసి కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోవడానికి జిల్లా నాయకులకు, కార్యకర్తలకు విశాలమైన భవనం ఏర్పాటుకు ప్రత్యేక వసతులతో కూడిన నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ద్వారా ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..


# బిఆర్ఎస్ పార్టీ బుడబుక్కల పార్టీ

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కామెంట్స్




**హైదరాబాద్ అక్టోబర్ 24 ప్రజాబలం ప్రతినిధి:**బిఆర్ఎస్ పార్టీ బుడబుక్కల పార్టీ అని, అదో బొందల గడ్డ పార్టీ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ కు కేటిఆర్ కు ఏమి సంబంధం?తెలంగాణ ఉద్యమం గురించి కేటిఆర్ కు తెలుసా?కాంగ్రెస్ మంత్రి వర్గం దండుపాళ్యం అని కేటిఆర్ అంటుండుమీ పార్టీనే దొంగల పాళ్యంకేటిఆర్ నాయకుడు అని ప్రజలు ఇంకా గుర్తించట్లేదుమీ కుటుంబం లిక్కర్ దందాలో ఉన్నారు, భూ మాఫియాలో ఉన్నారుమీరు అప్పు చేసిన 8లక్షల కోట్లు మీ దగ్గరే ఉన్నాయిమీ చెల్లి ని ఎందుకు బయటకు పంపారో ముందు చెప్పు అని డిమాండ్ చేసారు. కేటిఆర్ రాజకీయం కోసం చెల్లెలు ని వదులుకుంటారు, కుటుంబాన్ని వదులు కుంటారు హారీష్ రావు నీకు నీ చెల్లెకు మధ్య పంచాయితీ పెట్టిండు అది గుర్తించు కేటిఆర్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తే మీ పార్టీలో ఒక్కడు మిగలడు2023 లో అధికారంలోకి వచ్చి మళ్ళీ దోచుకోవలని చూశారుకానీ ప్రజలు ఓడగొట్టి ఇంట్లో కూర్చోబెట్టారుఅధికారం వచ్చాక దోచింది ఎంత? దాచింది ఎంత? మీ పంపకాలు ఎంత?తుంగతుర్తి లో ఇసుక దందాలో మీరు ఎంత పంచుకున్నారో చెప్పండిముఖ్యమంత్రి రాజయ్య ను ఎందుకు తొలగించారో నీ అయ్య, నీవు చెప్పలేదు నమ్ముకున్న వాళ్ళను నట్టేట ముంచే అలవాటు ఉందన్నారు.కాంగ్రెస్ 140 ఏండ్ల చరిత్ర కలిగిన పార్టీమీపార్టీ బుడబుక్కల పార్టీజూబ్లీహిల్స్ లో కూడా కంటోన్మెంట్ ఎన్నికల లాగ రిపీట్ కాబోతోందిభవిష్యత్తు లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు పోటీ




**హైదరాబాద్ అక్టోబర్ 24 ప్రజాబలం ప్రతినిధి:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం అధికారికంగా ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత పొందినట్లు పేర్కొన్నారు. వీరిలో ఇవాళ వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో పోటీలో 58 మంది మాత్రమే ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెల్లడించారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి..

ఇక ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018లో 18 మంది పోటీ పడ్డారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది పోటీ పడ్డారు. ఈ 19 మందిలో బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ గెలుపొంది వరుసగా రెండోసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

భారీగా నామినేషన్లు ఎందుకంటే..?

అధికార కాంగ్రెస్ పార్టీని ఓడించడమే లక్ష్యంగా ఫార్మాసిటీ, ట్రిపుల్ఆర్ బాధితులు, నిరుద్యోగులతోపాటు వివిధ వర్గాలకు చెందిన కాంగ్రెస్ బాధితులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, అందులో సగానికిపైగా నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించడంతో వారంతా ఆందోళనకు దిగారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికకు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన అభ్యర్థులతోపాటు వివిధ వర్గాలకు చెందిన 211 మంది అభ్యర్థులు మొత్తంగా 321 నామినేషన్లను దాఖలు చేశారు. బుధవారం ఉదయం ప్రారంభమైన నామినేషన్ల పరిశీలన గురువారం తెల్లవారుజామున 3 గంటల దాకా కొనసాగింది. మొత్తం 321 నామినేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి.. 186 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 135 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు తేల్చారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 130 మందికి చెందిన నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించగా, 81 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఆమోదం తెలిపారు.

# బాకీ కార్డుల పై బహిరంగ చర్చకు సిద్ధం

## కేటీఆర్, హరీష్ రావు కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్




**హైదరాబాద్ అక్టోబర్ 24 ప్రజాబలం ప్రతినిధి:**బాకీ కార్డుల పై బహిరంగ చర్చకు సిద్ధంపదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల ప్రజా పాలనపై ప్రజల సమక్షంలోనే చర్చిద్దాం.దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని కేటీఆర్, హరీష్ రావు కు స్ట్రాంగ్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ సవాల్ విసిరారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ మీ కుటుంబ సమస్య నే పరిష్కరించుకోలేక పోతున్నారు.మా పార్టీ గురించి మా మంత్రుల గురించి మాట్లాడే అర్హత లేదు.బాకీ కార్డుల పేరుతో హడావిడి చేస్తున్న హరీష్ రావు.... ముందు పదేళ్ల మీ పరిపాలనలో బాకీ పడ్డా హామీల సంగతి మరిచి పోయావా...?అధికారంలో ఉన్నప్పుడు ఏ యూనివర్సిటీ కి వెళ్లలేదు, ఏనాడు ఏ లైబ్రెరీ కి వెళ్లలేదు.ఈనాడు కపట ప్రేమ చూపిస్తున్న హరీష్ రావు... ఆనాడు మంత్రిగా ఉండి కూడా కనీసం నిరుద్యోగులకు అపాయింట్ కూడా ఇవ్వలేదు.అవన్నీ నీరుద్యోగులు మరిచిపోయారని అనుకుంటే....పొరపాటు.అనాడు ఓ నిరుద్యోగ సోదరి ఆత్మహత్య చేసుకుంటే... దానిని కూడా వక్రీకరించిన నీచమైన చరిత్ర మీది.రెండేళ్ల ప్రజాపాలన గురించి మాట్లాడే అర్హత మీకు లేదు.మేము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగాల నియామకాలపై చిత్తశుద్ధితో పని చేస్తున్నాము.శాఖల వారీగా దాదాపు 58 వేలకు పైగా ఉద్యోగాలు నియామకాలు అందజేశాం.స్వయంగా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా నియామకాల పత్రాలు అందజేసి నిరుద్యోగుల్లో ధైర్యం నింపాము.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ కి వెళ్లి నిరుద్యోగులతో మాట్లాడి...డిసెంబర్ లో మళ్లీ వస్తానని, చెప్పారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు యూనివర్సిటీకి వస్తే..నిరుద్యోగులు తరిమితే దొంగ చాటుగా పారిపోయాడు, మరచిపోయారా...?జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసమే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు.స్వయంగా నిరుద్యోగులు కేసీఆర్ పేరు, బీఆర్ఎస్ నేతల పేర్లు రాసి చనిపోయారు, ఇలా స్వార్థ రాజకీయాల కోసం ఎంతో మందిని పొట్టన బెట్టుకున్న నీచమైన చరిత్ర బీఆర్ఎస్ నేతలది.పదేళ్లు అధికారంలో ఉండి, నిరుద్యోగులకు న్యాయం చేయలేని, అసమర్థ పాలన చేసింది కేసీఆర్.జీవో 46 తీసుకొచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం.రాబోయే నోటిఫికేషన్లలో నిరుద్యోగులతో చర్చించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.వచ్చే నోటిఫికేషన్లలో ఎలాంటి ఇబ్బందుకు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలి

## అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం



**హైదరాబాద్, అక్టోబరు 24 ప్రజాబలం ప్రతినిధి:** అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల(%ణఔ%)తో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క ఇవాళ (శుక్రవారం) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు.పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు.చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క.ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులను సమాజం తక్కువ చూపు చూడకూడదు

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి




**యదాద్రి భువనగిరి అక్టోబర్ 24 ప్రజాబలం ప్రతినిధి:**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పారిశుద్ధ కార్మికులు మున్సిపల్ లో పనిచేసేవారు 25 మందికి నూతన వస్త్రాలు బహకరించడం జరిగింది. ఇది 20 సంవత్సరాల నుంచి నిర్విరామంగా కొనసాగిస్తున్న ప్రక్రియ పారిశుద్ధ కార్మికులను సమాజం తక్కువ చూపు చూస్తున్న సమయంలో మనం ఎంతో దగ్గరికి తీసి వాళ్లకు ధైర్యం చెప్పి వారు వార్డులలో పారిశుద్ధ్య పనులు చేస్తే మన యొక్క పరిసర ప్రాంతాలు నీటుగా ఉంటాయని, వారు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవలసిన బాధ్యత మన సమాజంపై ఉంటదని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం రోటరీ క్లబ్, జననీ ఫౌండేషన్, మా యొక్క తల్లిదండ్రుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది పాల్గొన్న వారికి పేరుపేరునా ధన్యవాదాలు

# జమ్మూకశ్మీర్ రాజ్యసభ ఫలితాలు.. నేషనల్ కాన్ఫరెన్స్‌కు 3, బీజేపీకి 1




శ్రీనగర్ అక్టోబర్ 24 : జమ్మూకశ్మీర్ లో 370వ అధికరణ రద్దు తర్వాత రాజ్యసభ కు తొలిసారి శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగగా.. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని అధికార నేషనల్ కాన్ఫరెన్స్ 3 సీట్లు గెలుచుకుని సత్తా చాటింది. నాలుగో సీటును బీజేపీ దక్కించుకుని తమ ఉనికిని చాటుకుంది. మొత్తం 88 మంది ఎమ్మెల్యేలలో 86 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. శ్రీనగర్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కాంప్లెక్స్‌లో పోలింగ్ జరుగగా, సాయంత్రం ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించారు.

# ఇక్రిశాట్ కాలనీలో మంత్రి పొన్నం ప్రచారం

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ వెంగళరావు నగర్ ఇక్రిశాట్ కాలని లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు గా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , సంజయ్ గౌడ్,ఇతర ముఖ్య నేతలు పాల్గోన్నారు. ప్రచారంలో భారీ ర్యాలీకి మహిళలు ,కార్యకర్తలు హజరయ్యారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రజా పాలన ప్రభుత్వం లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సన్న బియ్యం,నూతన రేషన్ కార్డులు పంపిణీ,సున్నా వడ్డీ రుణాలు పథకాల పంపులేట్ ను ప్రజలకు వివరించారు,.

# మృతులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం

హైదరాబాద్, అక్టోబరు 24, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లాలో వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రమాదంలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రమాదంలో చనిపోయిన రాష్ట్ర పౌరులకు ప్రభుత్వం 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. కర్నూల్ బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 2 లక్షల రూపాయలు అందజేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంలో చనిపోయిన వారి వివరాలు పిల్వామిన్ బేబి(64), మహ్మద్ ఖైజర్(51), ఎం.జి.రామారెడ్డి(50),గిరిరావు(48), సంధ్యారాణి మంగ(43), శ్రీనివాసరెడ్డి(40), అశ్విన్‌రెడ్డి(36),జి.ధాత్రి(27),కీర్తి(30),పంకజ్(28), యువన్ శంకర్‌రాజు(22)తరుణ్(27), ఆకాశ్(31),బున సాయి(33), గణేశ్(30), జయంత్ పుష్వాహ్(27)కిశోర్ కుమార్(41)రమేష్, అతని ముగ్గురు కుటుంబ సభ్యులురమేష్(30), అనూష(22), దీపక్ కుమార్ 24,అన్డోజ్ నవీన్‌కుమార్(26),ప్రశాంత్(32),ఉమాపతి(32), ఎం.సత్యనారాయణ(28),మేఘనాథ్(25)వేణు గుండ(33), చందన మంగ(23)గ్లోరియా ఎల్లెస శ్యామ్(28)సూర్య(24)హారిక(30), శ్రీహర్ష(24)శివ(24), సుబ్రహ్మణ్యం(26),కె.అశోక్(27),అమృత్ కుమార్(18), చరిత్(21), వేణుగోపాల్‌రెడ్డి(24)

## మద్దతు ధరకు రైతులు నాణ్యమైన పత్తి తీసుకురావాలి:

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా.



**అక్టోబర్ 24, 2025 ఆదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి:** రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డులకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా సూచించారు.

శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రైతులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా రైతులకు క్వింటాకు రూ. 8,110 కనీస మద్దతు ధరను నిర్ధారించిందని, కాగా ప్రైవేట్ మార్కెట్ ధర సుమారు రూ. 6,500గా ఉన్నదని తెలిపారు.



జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్కెట్ యార్డుల్లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, కంట్రోల్ రూమ్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

ఇప్పటికే రైతు సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సూచనలను సేకరించినట్లు తెలిపారు. రైతుల మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసి, ముందస్తుగా స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు వివరించారు. జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 4,31,042 ఎకరాలు కాగా ఉత్పత్తి 33,46,926 మెట్రిక్ టన్నులుగా ఉందని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో 33 జిన్నింగ్ మిల్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందని, రైతులు ఏవైనా సందేహాలు, సమస్యల కోసం దానిని సంప్రదించవచ్చని సూచించారు. అలాగే త్వరలోనే సోయా, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఏడి మార్కెటింగ్ గజానన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, సీసీఐ బ్రాంచ్ మేనేజర్ పునీత్ రాటి, సెంటర్ ఇన్‌చార్జ్ ఎ. శరత్, చంద్రశేఖర్ రెడ్డి, ఏవో శక్తి పాత్రో, ఏఎం మార్కెటింగ్ (సీసీఐ) పూజ, దినేష్ బిస్త్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల వివరాలు మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలి:

## నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా.



**అక్టోబర్ 24, 2025 ఆదిలాబాద్ప్రజాబలం ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ నిర్మాణ వివరాలను మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, మన బడి%-%మన నీరు, నర్సరీలు, ఆది కర్మయోగి, మొక్కల పెంపకం తదితర అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు యాప్ ద్వారా ఫోటోలు అప్‌లోడ్ చేయడం, మార్కౌట్ వివరాలు నమోదు చేయడం, చెల్లింపుల స్థితి తెలుసుకోవడం వంటి సదుపాయాలు పొందవచ్చని చెప్పారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా వార్డ్ ఆఫీసర్‌ను సంప్రదించాలని సూచించారు. ఆధార్, పేరు తదితర వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేసేముందు సరిచూసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

అలాగే, పీఎస్, %మ% లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పంపిణీని వేగవంతం చేయడంతో పాటు గ్రౌండింగ్, మార్కౌట్ ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

'మన బడి%-%మన నీరు' కార్యక్రమంలో ఇప్పటి వరకు 70 సోక్‌పిట్‌లు, 50 రూఫ్‌టాప్ రేన్‌వాటర్ హార్వెస్టింగ్ యూనిట్లు మంజూరు చేశామని కలెక్టర్ తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమం కింద ఈ ఆర్థిక సంవత్సరానికి లక్ష్యంగా పెట్టుకున్న మొక్కల నాటకం వంద శాతం పూర్తయిందని చెప్పారు. ఇప్పటివరకు ఈత 23,400, మహువా 70,187, ఖాజు 1,04,583 మొక్కలు నాటడం జరిగిందని, జియో ట్యాగింగ్ 97 శాతం పూర్తయిందని వివరించారు. పంచాయతీ నర్సరీల్లో ప్రస్తుతం 17,27,726 మొక్కలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో న్యూట్రి గార్డెన్, వన మహోత్సవం కింద ఇప్పటివరకు 48 పాఠశాలల్లో 4,250 కూరగాయల మొక్కలు నాటినట్లు తెలిపారు. అదే విధంగా, ఆది కర్మయోగి అభియాన్ పోర్టల్‌లో అన్ని వివరాలు నమోదు చేయడం ద్వారా ఆదిలాబాద్ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు.

అనంతరం కలెక్టర్ "మన బడి%-%మన ఊరు" పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా సంక్షేమ అధికారిణి మిల్కా, EDM రవి, ఎంపీడీవోలు, హౌసింగ్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

### అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్

**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి:**, అమృత్ 2.0 పథకం తెలంగాణ లో నీటి సరఫరా, తోపాటు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి.అశ్విని, డిటిసిపి.ఏడి.జ్యోతి, సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూఅటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (ఏఎంఆర్యుటీ) పథకం ద్వారాప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని, మురుగునీటి శుద్ధి, పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్ట్ లను నిర్వహిస్తున్నాయని తెలిపారు.ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే పచ్చదనం,బహిరంగ ప్రదేశాలను, పార్కులను అభివృద్ధి చెంది పట్టణాల సౌకర్యాల విలువలు పెరుగుతాయని తెలిపారు.దేశంలోని నగరాలను, పట్టణాలను స్వయం సమృద్ధిగా, నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని తెలిపారు .దాదాపు 500 నగరాల్లో మురుగు నీటిపారుదల, సెప్టేజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్, నీటి వనరుల పునరుజ్జీవనం మరియు పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం మరియు నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోగల చెరువులు, నాలాలను సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.చెరువుల యొక్క ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలను నిత్యం పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**అక్టోబర్ 24, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, అమృత్ 2.%మ% పథకం కింద భైంసా మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భైంసా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దోహదపడుతుందని అన్నారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. వివిధ జిల్లా శాఖ అధికారులు 15 రోజుల లోపు సంబంధిత డాటా మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన ప్రణాళిక వివరాలు అందించాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత అధికారులందరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జి.ఐ.ఎస్ హబ్ డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని యాదవ్, డిటిసిపివో వరంగల్ ఆర్టీ జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో ప్రాశస్త్యం

## లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప



జగిత్యాల,:కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు.లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం స్వరూప మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు.అందుకే భక్తులు ఆలయాలు సందర్శించి భక్తి భావం పెంపొందించుకోవాలని స్వరూప సూచించారు.ఈ కార్యక్రమంలో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోద్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన,వోద్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కావేరి విశ్వవిద్యాలయం, కావేరి సీడ్ కంపెనీ ని సందర్శించిన తెలంగాణ

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



సిద్దిపేట తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ శుక్రవారం వర్గల్ మండలంలోని కావేరి యూనివర్సిటీ మరియు కావేరి సీడ్స్ కంపెనీని సందర్శనకు రాగ జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఈ రెండు సంస్థలు తమ తమ రంగాలలో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన మరియు అభివృద్ధి కృషి, కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి. భాస్కరరావు, వైస్ ఛాన్సర్ డాక్టర్ వి. ప్రవీణ్ రావు, సమక్షంలో ఈ సందర్శన సందర్భంగా గవర్నర్ పరిశీలిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులను కలిసి వారితో మాట్లాడారు.

ఈ సందర్భంగా గవర్నర్ విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తి, సాంకేతికతను మరియు పరిశోధనలను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మొదట కావేరి యూనివర్సిటీని సందర్శించి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు. తదుపరి ఎంటమాలజీ , పాథాలజీ, సాయిల్ సైన్స్,బ్రీడింగ్, ఫిజియోలజీ ల్యాబ్స్ ను మరియు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్ ఏ.ఆర్ ఎ వి.ఆర్ మోడల్స్, మరియు అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు.తర్వాత గవర్నర్ వర్మి కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించి నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లను సందర్శించి ఇవి చాలా అదునాతనంగా ఉన్నాయని అభినందించారు.కావేరి యూనివర్సిటీ చాన్సలర్ మాట్లాడుతూ. గవర్నర్ సందరన విశ్వవిద్యాలయానికి ఒక గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల మొత్తం అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు మరియు పథకాలను వివరించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ. కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఒక మనోబలం కలిగిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పాలసాని , అగ్రికల్చరల్ డీన్ ఏ .ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు
### నేటితరం యువత చైతన్యం కావాలి
### తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)**రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగినగుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారుఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా ఎంపీటీసీ జడ్పిటిసి ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు
రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్ పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్ మేకల సారయ్య చెరుకూరి రత్నరాజు జాను ప్రభాకర్ జన్ను జాన్ తదితరులు పాల్గొన్నారు

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు.

### 4 అంశాలపై వినతిపత్రం సమర్పణ.
### ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)**ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు రెండవ అంశంగా పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా ఖమ్మం-ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.
చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతుందని బీజేపీ తరపున ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు

## ఖాళీ స్థలంలో భారీగా పెరిగిన చెట్లను దగ్గరుండి జెసిబి సాయంతో తొలగించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోగల 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకట నారాయణ దగ్గర ఉండి డివిజన్ లోని ఖాళీ స్థలములో భారీగా పెరిగిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించడం జరిగినది మరియు కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్ లోని మమత మెయిన్ రోడ్ సైడ్ డ్రైనేజీని శుభ్రం చేయించి డివిజన్ లోని ప్రజలకు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్ జవాన్ నాగరాజు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## దేశీయ మార్కెట్ లోకి సీలీ మాట్రెస్ లు

హైదరాబాద్ సీలీ (రావజీశ్రీఎ) ఇండియా తన కొత్త పోష్చర్ అడ్వాన్స్ మెట్రెస్ శ్రేణిని భారత మార్కెట్లో విడుదల చేసింది. పూర్తిగా భారత్లోనే తయారైన ఈ ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకున్నాయి. బంజారాహిల్స్ లో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమంలో నటి రూమా శర్మ పాల్గొన్నారు. కోర్ సపోర్ట్ ప్లస్, ఎడ్జ్ గార్డ్ హెచ్పీ టెక్నాలజీలతో వెన్నెముకకు సరైన మద్దతు అందించేలా, హెల్త్షీల్డ్ ట్రీటెడ్ టెన్సెల్ ఫ్యాబ్రిక్తో పరిశుభ్రత, తాజాదనం, లోతైన నిద్ర కలిగేలా రూపొందించారు. సేల్స్ హెడ్ కుశాల్ సింగ్ యాదవ్ ఈ శ్రేణిలో లేటెక్స్, ఆర్థో, ప్లస్ మోడల్స్ ఉన్నాయని, ఇవి వెన్నెముక ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. మార్కెటింగ్ హెడ్ సోనాలి డే ఈ లైన్ ఆధునిక సపోర్ట్తో పాటు సాఫ్ట్ కంఫర్ట్ను అందిస్తుందని చెప్పారు. ప్రపంచంలో నంబర్ వన్ మెట్రెస్ బ్రాండ్గా ఉన్న సీలీ, భారత వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ఉత్పత్తులు తయారు చేస్తూ, దేశవ్యాప్తంగా స్టోర్లను 20 నుండి 100కు పెంచే ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 :** ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎ.జి.ఎం.)రాధాకృష్ణ, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు,బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.పొదుపు, బీమా,పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 24 :** మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు.ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని,మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి అభివృద్ధి పనుల పురోగతి,పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ, త్రాగునీటి సరఫరా,రెండు పడక గదుల ఇండ్ల పథకం నిర్వహణపై సమీక్షించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సుకు కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ దుర్ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరటం తో పాటు వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనలోని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని నామ కోరారు

## జోగిపేటలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సరిగా పనిచేయక లబ్ధిదారుల ఇబ్బందులు పట్టించుకోని సంబంధిత అధికారులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ మండల కేంద్రంలోని జోగిపేటలో, (బిఎస్ఎన్ఎల్) నెట్వర్క్ సరిగా పనిచేయక, మొబైల్ ఫోన్ నెట్వర్క్ యూజర్స్, తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కోవాల్సి వస్తుందని, సంబంధిత అధికారులకు, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, పలువురు వినియోగదారులు తెలిపారు,( బిఎస్ఎన్ఎల్) నెట్వర్క్ ప్రారంభించి, దాదాపు 40, సంవత్సరాలు కావస్తున్న, ఇలాంటి ఇబ్బంది ఎప్పుడూ ఎదుర్కో లేదని, లబ్ధిదారులు తమ ఆవేదన వ్యక్తపరిచారు, ఈ విషయమై టెలిఫోన్ అధికారులను వివరణ కోరగా, జోగిపేటలో టెలిఫోన్ కార్యాలయంలో బ్యాటరీలు చెడిపోయి,దాదాపు నాలుగు నెలలు అవుతుందని, సంబంధిత పైఅధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, అధికారులు తెలిపారు...

# బస్సు దగ్ధం ఘటనపై సీఎ రేవంత్‌గ్భ్రాంతి

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోర ప్రమాదానికి గురైన సంఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు.
బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు.

## 4 వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం







**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో సాయిరాం హాస్పిటల్స్ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు వైద్య శిబిరానికి డివిజన్ పరిధిలో కాకుండా చుట్టుపక్కల ప్రజలు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయటం నా ద్వేయం అని ప్రజల ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించాము అని తెలిపారు సాయిరాం హాస్పిటల్స్ డాక్టర్స్ మరియు సిబ్బంది ప్రజలకు బీపీ షుగర్ మరియు రోగనిరోధక టెస్టు లు చేసి రోగానికి సంబంధించి మందులు ఉచితంగా సరఫరా చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన, హత్య కేసులో ఇద్దరు నిందితులకు, జీవిత ఖైదు విధిస్తూ, జిల్లా అదనపు న్యాయమూర్తి, డాక్టర్ పి పి కృష్ణమూర్తి, తీర్పునిచ్చారు, గురువారం కోర్టులో జరిగిన వాదోపవాదాల విన్న న్యాయమూర్తి, నిందితులు ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు, రూపాయలు 3, వేల జరిమానాను విధించారు, పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019,లో జరిగిన హత్య కేసులో, ఈసోజీపేట గ్రామానికి చెందిన, దూదేకుల యాకోబు, షాహిద్ బేగంలు,దోషులుగా నిర్ధారణ జరిగింది, వీడికి జీవిత ఖైదీతో పాటు,రూ, 3, వేల జరిమానా విధించారు, జరిమానాను చెల్లించని యెడల 6,నెలల జైలు శిక్షణను విధిస్తూ, తీర్పు వెల్లడించారు, నిందితులకు శిక్ష పడేలా సరైన ఆధారాలను నిరూపించిన, పి పీ విజయ శంకర్ రెడ్డిని జడ్జి అభినందించగా, దోషులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన అప్పటి, జోగిపేట సిఐలు, తిరుపతి రాజు, శ్రీనివాసు, పుల్కల్ పోలీసులను, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, అభినందించారు......

## కోలిండియా స్థాయిలో రాణించి పథకాలు సాధించాలి

## మందమర్రి ఏరియా సీనియర్ పి.ఓ కార్తీక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 24 :**మందమర్రి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61 వ వార్షిక క్రీడాల్లో భాగంగా శుక్రవారం ఔట్ డోర్ హాకీ ఈవెంట్ ను స్థానిక సింగరేణి గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి సీనియర్ పి.ఓ కార్తీక్ మందమర్రి జాయింట్ బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీను, కేకే 5 గని పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,



ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు.

శుక్రవారం జరిగిన ఈవెంట్ లో కేకే-గ్రూప్ విన్నర్ గా కాశీపేట మరియు ఎస్. కె గ్రూప్ రన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ, జి యం ఆఫీస్ )క్రీడల గౌరవ కార్యదర్శి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ , శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాల్లో ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా అదనపు కలెక్టర్లు

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 24 ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్ల ని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

# పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ఆన్‌లైన్ మోసం

## -సైబర్ వలలో చిక్కుకోవద్దు

## -మందమర్రి ఎస్ఐ రాజశేఖర్.




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 24:**మందమర్రి పట్టణంలోని ఫస్ట్ జోన్ ప్రాంతానికి చెందిన ఒక యువకుడు 'గూగుల్ రివ్యూ మేనేజ్‌మెంట్' సంస్థలో ఆన్లైన్ ఉద్యోగం పేరుతో మోసపోయాడని మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు. తన మొబైల్ కు వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి, సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశతో 48,500/- రూపాయలు మోసపోయాడన్నారు. ఈ సంఘటనలో సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్క్‌లు (ఉదాహరణకు: 5-స్టార్ రేటింగ్ ఇవ్వడం) పూర్తి చేయించి, రూ. 200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించారన్నారు. ఆ తరువాత, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, ఇది 'చివరి ఆర్డర్' అని చెప్పి, బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేశారనీ తెలిపారు. ఈ క్రమంలో ఆయన మొత్తం రూ. 48,500/- కోల్పోయారన్నారు. ఇటువంటి మోసపూరిత వలలో ఎవరూ చిక్కుకోకుండా ఉండేందుకు, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దన్నారు. అలాగే, బ్యాంక్ వివరాలు, ఓటీపీ (OTP), ఏటీఎం పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్‌లోగానీ, మెసేజ్‌ల ద్వారా గానీ ఎవరికీ తెలియజేయకూడదన్నారు. అనుమానాస్పద లింక్‌లు లేదా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌కు స్పందించడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశమివ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లయితే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే జాతీయ టోల్-ఫ్రీ నంబర్ 1930కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు, పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.

# శిల్పా డెంటల్ కేర్ ను ప్రారంభించిన నగర మేయర్ పూనకొల్లు నీరజ ఎమ్మెల్సీ తాత మధు











**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 24 (ప్రజాబలం)** ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు సాయిబాబా ఆర్చ్ సమీపంలో నూతనంగా నిర్మించిన శిల్పా డెంటల్ కేర్ ను ప్రారంభించిన నగర మేయర్ పూనకల్లు నీరజ మరియు ఎమ్మెల్సీ తాతా మధు ప్రారంభించారు ఈ సందర్భంగా తాత మధు మాట్లాడుతూ హాస్పిటల్ దిన అభివృద్ధి చెందాలని మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ హాస్పిటల్ యాజమాన్యం శిల్పచౌదరి డివిజన్ కార్పొరేటర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# జోగిపేట మార్కెట్ యార్డులో కొత్త పంటలకు ముహూర్తాలు ప్రారంభం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 24(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** జోగిపేట, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో, వర్తక సంఘం ప్రతి ఏడాది మాదిరిగానే, ఈసారి కూడా మార్కెట్ యార్డులో, నూతన పంటలకు, బీట్ల, ముహూర్తాలు చేశారు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త,జగన్మోహన్ రెడ్డి, వర్తక సంఘం సభ్యులతో కలిసి, నూతన పంటలైన, పసుపు, పెసల్లు, పత్తి,పంటలకు మార్కెట్లో ముహూర్తం బీటు పెట్టారు, పసుపు, క్వింటాల్ కు 13,651, రూపాయలు, పెసల్లు, క్వింటాల్ కు 8,516, రూపాయలు, పత్తి, క్వింటాల్ కు 6,650,రూపాయలు, మద్దతు ధర వచ్చింది, ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మక్త, జగన్మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, పండించిన పంటలకు మార్కెట్ యార్డులో, సరైన మద్దతు ధర వస్తుందని, మార్కెట్ యార్డులోనే, ధాన్యాన్ని విక్రయించుకొని, రైతులు ఆర్థికంగా ఎదగాలన్నారు, మార్కెట్లో రైతులందరికీ, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు, శ్రీనివాస్,కమిషన్ ఏజెంట్ వద్ద, కొత్త పంటలకు బీట్ల, ముహూర్తాలు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,ఎం, మల్లికార్జున గుప్తా, వర్తక సంఘం సభ్యులు, రంగసురేష్, నాగరాజు, కృష్ణమూర్తి,సురేష్,శ్రీను, ప్రభాకర్, ఆంజనేయులు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

# కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వర ఆలయానికి భక్తుల తాకిడి.



**వేములవాడ టౌన్(ప్రజాబలం),** శుక్రవారం కార్తీకమాసమును పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ భీమేశ్వరాలయంలో భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్తీకమాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల అర్జిత సేవలను ఘనంగా నిర్వహించారు. అనేకమంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భీమేశ్వర ఆలయ అధికారులు భారీ భక్తజన సమూహానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, త్రాగునీరు, మరియు ఇతర భద్రత ఏర్పాట్లు చేశారు.

# వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి, అర్బన్ మండలం గుర్రం వాని పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం.

## ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్ల గృహప్రవేశానికి వెళ్లిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంటి యజమానులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపినాడు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పక్కా ఇల్లు ఉండాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు అన్నారు.

రాష్ట్రంలో రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిర ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వేములవాడ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

ఇల్లు లేని వారికి గూడు కల్పించడం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వడం లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఇండ్లు లేని నిరుపేదలకు



ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుంది అని తెలిపారు. పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని మోసం చేసిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణాలలో, గ్రామాలలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవల్లో పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉన్నవాటికి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

నిస్సాయులకు సహాయాన్ని అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. గతంలో పూరి గుడిసెల్లో, రేకుల షెడ్లలో నివసించే వారమని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు మంజూరు అయిందని లబ్ధిదారులు సంతోషంగా చెబుతున్నారని పేర్కొన్నారు. పేదలకు నాడు ఇందిరమ్మ ఇల్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇల్లే అని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టింది అని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోశెట్టి పల్లె గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అలాగే గుర్రం వానిపల్లె గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జమ్మికుంటలో సిసిఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం..



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 24**కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ లో సిసిఐ కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. కాటన్ కార్పొరేషన్ జిల్లా అధికారి టీఎస్ ఆగ్రో ఎండి రాములు, వరంగల్ ఆర్ డి డి ఎం పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లు సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన పత్తిని తేమ లేకుండా అరబెట్టుకొని నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి,ఎంపీడీఓ పద్మావతి, సెంటర్ ఇంచార్జి పేరం చంద్రశేఖర్,వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, కాటన్ మిల్లుల అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, అర్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల దాడిలో 15 మంది పత్తి కూలీలకు తీవ్ర గాయాలు.



**వేములవాడ, (ప్రజాబలం),** శుక్రవారం రోజున కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 15 మంది పత్తి కూలీలపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో మహిళా కూలీలు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ సంఘటన కోనరావుపేట మండలం కనగర్తి -సుద్దాల గ్రామాల మధ్య పత్తి చేనులో జరిగింది. వెంకట్రావు పేట గ్రామానికి చెందిన 15 మంది మహిళ కూలీలు ఉదయం పత్తి చేనులో పనిచేస్తుండగా, సమీపంలోని చెట్టుపై ఉన్న తేనె పట్టు నుంచి ఒక్కసారిగా తేనెటీగల గుంపు పత్తి కూలీలపై తీవ్రంగా దాడి చేయడం జరిగింది. తేనెటీగల దాడి తీవ్రత ఎక్కువగా ఉండడంతో కూలీలు భయాందోళనలతో పత్తి చేనుల వెంట పరుగులు తీయడం ప్రారంభించారు. తేనెటీగల దాడిలో పలువురు మహిళా కూలీలు స్పృహ కోల్పోయారు. మరి కొంతమంది మహిళా కూలీలకు తేనెటీగలు కుట్టడంతో నొప్పితో రోదిస్తూ కనిపించారు. మహిళా కూలీల అర్ధనాధాలు విన్న స్థానికులు, చుట్టుపక్కల వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్న రైతులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, వారి సహాయంతో గాయపడిన కూలీలను హుటాహుటిన చికిత్స నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కొంతమందిని, మరియు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి మరి కొంతమందిని తరలించారు. ఒకేసారి 15 మంది పత్తి మహిళా కూలీలపై తేనెటీగలు దాడి చేయడం స్థానికంగా ఆందోళన కలిగించింది. సకాలంలో స్థానికులు స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం మహిళా కూలీలు ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, వారియోగ క్షేమాలను, వారికి అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# సబ్బని వెంకట్ పై కావాలని కుట్రలు చేస్తున్నది ఎవరు?

ప్రజలు కావలసిన సౌకర్యాలు, అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు పాల్పడతారా ?

సబ్బని సోషల్ మీడియా అకౌంట్స్ ను తొలగిస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు.

సబ్బని వెంకట్ యువసేన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్. రాజు పిట్టల



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 24**ప్రముఖ జెన్ పాక్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ పై కావాలని కొంతమంది కుట్రలు చేస్తున్నారని, ప్రజల అవసరాల కోసం ప్రశ్నిస్తే అక్రమాలకు పాల్పడతారా? అని సబ్బని వెంకట్ యువసేన నియోజక వర్గ, హుజురాబాద్ ఇంచార్జ్ రాజు పిట్టల అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకట్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉన్నతమైన స్థాయిలో ఉండి తన పుట్టిన ప్రాంతానికి తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా కానీ నేనున్నానంటూ రాత్రి అనకా పగలు అనక ఎవరు ఫోన్ చేసినా వెంటనే స్పందించి వారికి ఏ అవసరం ఉన్నా కూడా వెంటనే స్పందించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు కొంతమంది వ్యక్తిగతంగా టార్గెట్ చేసి సోషల్ మీడియాలో ఎక్కువ ఫాలోవర్స్ ఉన్న గ్రూప్స్ ఏవైతే ఉంటాయో వాటిని రిపోర్ట్ కొట్టిస్తూ డిలీట్ అయ్యే విధంగా గ్రూపులను డిలీట్ చేస్తున్నట్లు రాజు పిట్టల తెలిపారు. నియోజకవర్గంలో ఏ గ్రామం నుండి యువత మాకు ఎలాంటి ఉపాధి లేదు అని వచ్చిన నిరుద్యోగులకు తనకు ఉన్న పరిచయాలతో వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తూ నియోజకవర్గంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే స్థానికంగా నూతన ఫ్యాక్టరీలను తీసుకురావాలని అధికార పార్టీలను నిలదీస్తున్నందుకా సబ్బనిపై కుట్రలు అని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం ఉంటే పట్టణ ప్రాంతాలకు ప్రజలు ఎవరు వెళ్లారనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని అన్ని ఆసుపత్రుల్లో గుండె వైద్య నిపుణులు ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. సబ్బని వెంకట్ పై కుట్రలు కుతంత్రాలు చేసి ఏమి చేయలేరని ఏమైనా ఉంటే సబ్బని వెంకట్ ప్రజల కోసం ఏవైతే కావాలని ప్రభుత్వాలను కోరుతున్నారో చేసి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలి కానీ ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే తగిన విధంగా సబ్బని వెంకట్ యువసైన్యం చూస్తూ ఊరుకోదని ప్రతి చర్యకు దిగుతామని హెచ్చరించారు.

# రాజన్న ఆలయ 36 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రోజున 36 రోజుల హుండీ లెక్కింపు జరిగింది. ఇందులో రూపాయలు 2 కోట్ల,19 లక్షల, 35 వేల 165 రూపాయలు వచ్చాయి. (2,19,35,165 రూపాయలు). మిశ్రమ బంగారం: 124 గ్రాముల 500 మిల్లి గ్రాములు. మిశ్రమ వెండి: 10 కిలోల 500 మిల్లీగ్రాములు. ఇట్టి హుండీ లెక్కింపు నందు కార్యనిర్వాణాధికారి రమాదేవి, ఎస్సీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు,ఆలయసిబ్బందిపాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హోంగార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూశారు. ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవ సమితి వారు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTERPRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449